www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
17.02.2024
సంపుటి:2 సంచిక:127

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## ఫ్యామిలీ పార్టీలకు ప్యాకప్ తప్పదు

- ఆ పార్టీలో ఉన్న నేతలు ఆలోచించుకోండి
- మోడీ హస్తం పార్టీ ఏకైక అజెండా
- ప్రధాని నరేంద్ర మోడీ... ఎయిమ్స్ కు శంకుస్థాపన

..మిగతా 7 లో



## కులగణనపై తీర్మానం కాదు, చట్టం చేయాలి

- ఓబీసీ సంక్షేమ మంత్రిత్వశాఖ పెట్టాలని మోదీకి విజ్ఞప్తి
- బీసీలకు రూ. 2 లక్షల కోట్లయినా వస్తాయి
- కులగణనపై న్యాయ విచారణ కమిషన్ వేయాలి
- బిల్లు కోసం అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి
- సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్


**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
బీసీ కులగుణనకు బిల్లు ప్రవేశపెడితేనే కార్యక్రమం ఫలప్రదం అవుతుందని మాజీమంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్రంలో ఓబీసీ సంక్షేమ మంత్రిత్వశాఖ పెట్టాలని గతంలో డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నుంచి ఓబీసీ సంక్షేమ మంత్రిత్వశాఖ పై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపినట్లు తెలిపారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వశాఖ పెట్టాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేసినట్లు గుర్తుచేశారు. కేంద్రంలో ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ. 2 లక్షల కోట్లయినా వస్తాయని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో బీసీ కులగణనకు తీర్మానం కాకుండా.. బిల్లు ద్వారా చట్టబద్ధత ఉంటేనే ఈ కార్యక్రమం ఫలవంతం అవుతుందన్నారు. కులగణనపై న్యాయ విచారణ కమిషన్ అయినా వేయాలని డిమాండ్ చేశారు. బిల్లు కోసం అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. కులగణన కోసం బిల్లు తెస్తే మా పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.కులగణనపై తీర్మానం కాదు, చట్టం చేయాలని మాజీమంత్రి గంగుల కమలాకర్ కూడా డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేస్తే బీసీ కులాలే నష్టపోతాయని, న్యాయ పరమైన చిక్కులు రాకుండా

..మిగతా 2 లో



**తెలంగాణ లో బలహీన వర్గాల బలోపేతం కోసమే మరోసారి సమగ్ర కుటుంబ సర్వేతో పాటు కుల గణన చేపడుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బీసీ కుల గణన తీర్మానాన్ని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. శాసన సభలో ప్రవేశ పెట్టారు. దీనికి బీఆర్ఎస్ పార్టీతో సహా ఏకగ్రీవంగా అన్నిపార్టీల సభ్యులు మద్దతు తెలిపారు. అనంతరం కులగణన తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంత మంది ఏ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు..? వారి ఆర్థిక పరిస్థితి ఏమిటీ? ఆయా సామాజిక వర్గాల్లో ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి? అనే పూర్తి వివరాలతో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. దీని ద్వారా బలహీన వర్గాలకు మరింత ప్రయోజనకరంగా సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని స్పష్టం చేశారు.**

# తెలంగాణలో కులగణన



- బీసీల బలోపేతం కోసమే నిర్ణయం
- ఇంటింటి సర్వే చేసి వివరాలు నమోదు
- తెలంగాణ అంతటా పక్కాగా నిర్వహిస్తాం
- ఎవరైనా చట్టబద్ధత లేదనడం కరెక్ట్ కాదు
- అరశాతం ఉన్నోళ్లకే కడుపు మంట ఎందుకో?
- శాసన సభలో సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్స్
- కుల గణన సమాజ సర్వరోగ నివారిణి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు.. పదేండ్లు దాటినా బయట పడలేదని.. పదేండ్లుగా దాచుకున్నారంటూ ఎద్దేవా చేశారు. బలహీన వర్గాల సర్వే చేస్తుంటే.. అర శాతం ఉన్న వారికి ఎందుకు కడుపు మండుతుందో అర్థం కావడం లేదంటూ కేసీఆర్ సామాజిక వర్గాన్ని ఎత్తిచూపుతూ చురకలు అంటించారు. కుల గణనపై తీర్మానం చేస్తుంటే.. కేసీఆర్ సభకు కూడా రాలేదంటూ చురకలు అంటించారు.

సమగ్ర కులగణన సర్వే వివరాలను సభకు సమర్పిస్తామని.. అన్ని వివరాలు బహిర్గతం చేస్తామని.. గోప్యంగా ఉంచేది లేదన్నారు. సర్వేలో వచ్చిన వివరాల ప్రకారం.. ఏయే సామాజిక వర్గాలకు న్యాయం చేయాల్సి ఉంటుంది.. ఎవరికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుంది అనేది స్పష్టత వస్తుందని.. ఆ ప్రకారం ముందుకు వెళతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కుల గణన జరిగిందని.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ హయాంలోనే 2011లో కుల గణన జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కుల గణన జరుగుతుందని.. బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందని సీఎం అన్నారు.

వాస్తవానికి.. కులగణన.. దేశంలో ఒక ప్రధాన డిమాండ్.. ఎప్పటినుంచో దేశ రాజకీయాల్లో నానుతున్న అంశం.. ఎన్ని ప్రభుత్వాలు మారినా.. సమస్య సమస్యగానే ఉండిపోయింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కేంద్రం ఇప్పటివరకు ఏడు సార్లు జనాభా గణనలను నిర్వహించింది. అయితే.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన డేటా మాత్రమే వెల్లడయ్యేది. బీసీ జనాభా ఎంతనేది అంతుచిక్కని రహస్యంగా ఉండిపోతోంది. అయితే.. చరిత్రలో ఎప్పుడూ కులగణన చేయలేదు. ఈ క్రమంలోనే.. కొన్నేళ్లుగా కులగణనకు బీసీ వర్గాల నుంచి డిమాండ్ వ్యక్తం అవుతోంది. ఎట్టకేలకు.. నితీశ్ కుమార్‌సారథ్యంలోని బీహార్ సర్కార్.. ప్రతిష్టాత్మక కులగణనకు గతేడాది శ్రీకారం చుట్టింది. అంతే.. బీహార్ ప్రభుత్వ నిర్ణయంతో అన్ని రాష్ట్రాల్లోనూ కులగణనకు అనివార్య

..మిగతా 2 లో



..మిగతా 2 లో

### కులగణన తీర్మానం చరిత్రాత్మకం



..మిగతా 2 లో

### కులగణన పై రాజకీయాలు వద్దు

## రాష్ట్రంలో మరో 25 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

- పార్లమెంట్‌ఎన్నికల నేపథ్యంలో అధికారులకు స్థానచలనం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతున్నది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం బదిలీలు చేపడుతున్నది. ఇప్పటికే రెవెన్యూశాఖలో పెద్ద ఎత్తున అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం మరోసారి 25 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు శుక్రవారం

..మిగతా 2 లో



## ప్రజాభవన్‌కు సీఎం రేవంత్

- బీఆర్ఎస్ దెబ్బకు ప్రజలవద్దకు పరుగులు
- అరగంట ముందు సమాచారం ఇచ్చి వెళ్లిన్రు..
- ప్రతిపక్ష పార్టీ పాత్రను హుందాగా పోషిస్తున్నం..
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

..మిగతా 2 లో

## 'ఎన్నికల వేళ.. కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్స్ ఫ్రీజ్'

- రాహుల్ న్యాయ్ యాత్రపై ఎఫెక్ట్!
- ప్రమాదంలో ప్రజాస్వామ్యం..
- కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్‌అజయ్ మాకెన్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
కాంగ్రెస్‌కు చెందిన నాలుగు ప్రధాన బ్యాంకు ఖాతాలను ఆదాయపు పన్ను శాఖ స్తంభింపజేసిందని ఆ పార్టీ ట్రెజరర్‌అజయ్ మాకెన్‌తెలిపారు. అందులో యూత్ కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు కూడా ఉన్నట్లు చెప్పారు. శుక్రవారం నుంచి తాము జారీచేసిన చెక్కులు బ్యాంకుల్లో చెల్లడం లేదని పేర్కొన్నారు. నాలుగు కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను ఐటీ అధికారులు స్తంభింపజేసినట్లు ప్రకటించగా, విశ్వసనీయ వర్గాలు మాత్రం తొమ్మిదిగా పేర్కొన్నాయి. అయితే, ఈ విషయంపై ఆదాయ పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను కాంగ్రెస్ ఆశ్రయించింది. దీంతో అకౌంట్ల ఫ్రీజ్‌పై అప్పిలేట్ ట్రిబ్యునల్ స్టే విధించింది.

అంతకుముందు, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ తమకు రూ. 210 కోట్లు చెల్లించాలని ఆదాయపు పన్నుశాఖ అడిగినట్లు అజయ్ మాకెన్ తెలిపారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా కాంగ్రెస్ సేకరించిన ఖాతాలను స్తంభింపజేశారని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు 2 వారాల ముందు ప్రతిపక్షం బ్యాంకు ఖాతాలు స్తంభింపజేయడమంటే ప్రజాస్వామ్యాన్ని స్తంభింపజేసినట్లేనని విలేకరుల సమావేశంలో కేంద్రంపై తీవ్ర విమర్శలు గుప్పించారు అజయ్ మాకెన్.



**'ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది'**
దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అజయ్ మాకెన్ ఆరోపించారు. ఆదాయపు పన్ను శాఖ కాంగ్రెస్ అకౌంట్లను స్తంభింపజేయడం వల్ల పార్టీ రాజకీయ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. 'దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఖాతాలను ఆదాయపు పన్ను అధికారులు దొల్ల కారణాలతో

..మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

- 8 మంది రెడీగా ఉన్నారు
- తెలంగాణలో మేము 17 ఎంపీ సీట్లు గెలుస్తాం
- బీజేపీ గెలిచుంటే కేటీఆర్, కేసీఆర్ జైలుకు వెళ్లేవారు
- బీజేపీ ఎంపీ బండి సంజయ్

..మిగతా 2 లో

## కాంగ్రెస్‌లో చేరికల జోష్

### బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- 'హస్తం' గూటికి జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి
- మాజీ మేయర్'బొంతు' దంపతులు, చంద్రశేఖర్‌రెడ్డి కూడా..
- 'హస్తం' గూటి క్యూ కడుతున్న బీఆర్ఎస్ సీనియర్లు
- ఎంపీ టికెట్ల హామీతో పార్టీ మారుతున్నట్లు వార్తలు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
పార్లమెంట్ ఎలక్షన్ల ముందే తెలంగాణలో రాజకీయాలు ఊపందుకున్నాయి. ఇంత కాలం పార్టీలో చేరికలపై మౌనం వహించిన కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌జాయినింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు శుక్రవారం హస్తం గూటిలో చేరారు. కాంగ్రెస్‌లో కీలక నేతల చేరికలతో రాజకీయ పరిణామాలు ఏ విధంగా మారబోతున్నాయనే అంశం ఆసక్తికరంగా మారింది. మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు అల్లు అర్జున్ (బన్నీ) మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కూడా హస్తం గూటికి చేరారు. తెలంగాణ ఉద్యమం నుంచి కేసీఆర్‌కు కుటుంబ సభ్యుడిగా మెలిగిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు కూడా టీ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. చేవెళ్ల లోక్‌సభ సీటుపై హామీతోనే పట్నం సునీతా మహేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారనే వార్తలు వినిపిస్తున్నాయి. చేవెళ్ల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ తరఫున బలమైన అభ్యర్థులు బరిలో ఉండడంతో.. కాంగ్రెస్ కూడా నియోజకవర్గంపై పట్టున్న పట్నం

..మిగతా 2 లో

## ఆర్థిక మంత్రిగా హరీష్ రావు'

- తెలంగాణ ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం
- ఇంటర్ క్వశ్చన్ పేపర్‌లో బ్లండర్ మిస్టేక్
- వైరల్ అవుతున్న ప్రశ్నాపత్రం

..మిగతా 2 లో



## కవిత లిక్కర్‌కేసు మరోసారి వాయిదా

- కవిత లిక్కర్‌కేసు మరోసారి వాయిదా
- మూడింటిని కలిపి విచారణ చేయడం సరికాదు
- లిక్కర్ కేసులో సమన్ల జారీపై సుప్రీంలో విచారణ
- ఈనెల 28న విచారణ

..మిగతా 2 లో



# కాంగ్రెస్‌లో చేరికల జోష్

మొదటిపేజీ తరువాయి

ఫ్యామిలీని రంగంలోకి దింపాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పలు దఫాలు చర్చలు జరిపిన 'పట్నం' కుటుంబ సభ్యులు ఎట్టకేలకు ఎంపీ సీటు కోసం లైన్ క్లియర్ కావడంతో సునీతా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు కాంగ్రెస్ ఏ విధమైన హామీ ఇచ్చిందనే అంశం కూడా ఆసక్తికరంగా మారింది. బొంతు రామ్మోహన్ సికింద్రాబాద్ లేదా మల్కాజ్ గిరి లోక్ సభ సీటు ఆశిస్తున్నట్టు సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఎంపీ సీటుపై ఏ విధమైన హామీ ఇచ్చిందన్నదీ ఆసక్తికరంగా మారింది. అయితే టీకాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో రామ్మోహన్‌దంపతులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన మరో నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కూడా మల్కాజ్ గిరి నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నారు. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ స్వయాన మామ అయిన చంద్రశేఖర్ రెడ్డి, గతంలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయితే ఆయనకు బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అవకాశం రాలేదు. తాజాగా కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆయనకు సీటు విషయంలో హస్తం పార్టీ ఏ రకమైన హామీ ఇచ్చిందనే అంశంపై చర్చ జరుగుతోంది.

# ప్రజాభవన్‌కు సీఎం రేవంత్

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడు ప్రజల పక్షాన్నే పోరాడు తుందని మరోసారి రుజువైంది. అందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న ఫలంగా ప్రజా భవన్‌కు పరుగులు పెట్టడమే తాజా నిదర్శనం. అసెంబ్లీలో బీఆర్ఎస్ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి నేడు ప్రజాభవన్‌కు వెళ్లాల్సి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో కొద్దిసేపు చిట్‌చాట్‌చేశారు. ప్రతి రోజు ప్రజాభవన్‌కు వెళ్తానని ప్రగల్భాలు పలికిన సీఎం అధికారంలోకి వచ్చాక తొలిరోజు మాత్రమే వెళ్లారన్నారు. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఆధారాలతో నిలదీశామన్నారు. దీంతో శుక్రవారం హడావుడిగా కేవలం అరగంట ముందు సమాచారం ఇచ్చి వెళ్తున్నారన్నారు. ఇదే విషయం నిన్ననే ప్రజలకు సమాచారమిస్తే చాలా మంది తమ బాధలు చెప్పుకునేందుకు వచ్చేవారని హరీశ్ రావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను హుందాగా పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పేదల పక్షాన నిలుస్తామన్నారు.

# రాష్ట్రంలో మరో 25 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

మొదటిపేజీ తరువాయి

రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
ఇదిలా ఉండగా.. రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్టీజోన్ 1, మల్టీజోన్ 2 పరిధిలో దీర్ఘకాలంగా పని చేస్తున్న తహసీల్దార్లను. ఈ ఏడాది జూన్ 30 నాటికి పదవీ విరమణ చేయనున్న మరో 17 మంది తహసీల్దార్లను ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది. మల్టీజోన్ 1 పరిధిలో మొత్తం 81 మంది తహసీల్దార్‌లు, మల్టీజోన్2 పరిధిలో మొత్తం 48 మంది తహసీల్దార్‌లకు స్థానచలనం కలిగించింది. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది.
బదిలీ అయినవారు..

1. ఎం.నగేశ్ - వనపర్తి అడిషనల్ కలెక్టర్
2. గట్టు సంధ్యారాణి - వరంగల్ అడిషనల్‌కలెక్టర్
3. కనుగుల శ్రీనివాస్ - వరంగల్ డీఆర్‌వో
4. డి.రాజ్యలక్ష్మి - నల్గొండ డీఆర్‌వో
5. డి.పద్మజా రాణి - సంగారెడ్డి డీఆర్‌వో
6. ఎల్.రమాదేవి - భద్రాద్రి రామాలయ ఈవోగా కొనసాగింపు
7. కె.వెంకట ఉపేందర్‌రెడ్డి - కీసర ఆర్డీవో
8. కొప్పుల వెంకట్ రెడ్డి - రాజేంద్రనగర్ ఆర్డీవో
9. ఎస్.రాజు - జహీరాబాద్ ఆర్డీవో
10. బి.శకుంతల - హుజూరాబాద్ ఆర్డీవో
11. కె.మహిపాల్ - హైదరాబాద్ ఆర్డీవో
12. ఆర్.దశరథ్ సింగ్ - సికింద్రాబాద్ ఆర్డీవో

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

- **8 మంది రెడీగా ఉన్నారు**
- **తెలంగాణలో మేము 17 ఎంపీ సీట్లు గెలుస్తాం**
- **బీజేపీ గెలిచుంటే కేటీఆర్, కేసీఆర్ జైలుకు వెళ్లేవారు**
- **బీజేపీ ఎంపీ బండి సంజయ్**

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, 5మంది బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్డీఏలో జరుగుతోందని ఢిల్లీ నుంచి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని.. ఇదంతా కేసీఆర్ ఆడుతున్న నాటకమని ఆయన అన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడీనే వారి అవినీతిపై మాట్లాడారని బండి సంజయ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్‌ను ఎన్డీఏలో చేరుతామనీ అడిగితేనే చేర్చుకోలేదన్నారు. తెలంగాణలో మేము 17కి 17సీట్లు గెలుస్తామని.. దేశవ్యాప్తంగా 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఒక్కటి కూడా గెలిచే అవకాశం లేదన్నారు.

**బీజేపీ గెలిచి ఉంటే ఈ పాటికి జైలుకే !**

బీఆర్ఎస్‌కు ఎంపీ అభ్యర్థులు లేరని, ఉన్న వాళ్లు పక్క చూపులు చూస్తున్నారన్నారు. ఎంపీకి పోటీ చేయమని అభ్యర్థులను కేసీఆర్ బతిమలాడుతున్నారన్నారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి ఎవరు హరీష్‌రావుతో సహా బీజేపీలోకి వస్తామని అంటే ఆహ్వానిస్తామన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు అవగాహన ఒప్పందం ఉందన్నారు. అందుకే బీఆర్ఎస్ ఇన్ని స్కాంలు బయటపడుతున్న చర్యలు కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే కేటీఆర్, కేసీఆర్ ఇప్పటికే జైలులో ఉండేవాళ్లన్నారు. గ్రౌండ్ లెవెల్‌లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు.

గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

కర్ణాటకలోనే కాదు.. తెలంగాణలో సైతం గ్యారంటీల పేరుతో మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కి ఎన్ని సీట్లు వస్తాయనేది ఆ పార్టీ నేతలే చెప్పాలన్నారు. కేఏ పాల్ కూడా 17సీట్లు గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాముడు మోడీ ఒక్కవైపు, రజాకార్లు, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక వైపు ఉన్నాయన్నారు. దేవుడిని రాముడిని నమ్మే వాళ్లు బీజేపీకి ఓటేస్తారన్నారు. బీఆర్ఎస్ అవినీతి అంతా కాగ్ రిపోర్ట్ ద్వారా బయట పడిందని బండి సంజయ్ చెప్పారు. కాళేశ్వరంపై సెంట్రల్ కమిటీ చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం పనికి రాదని చెప్పిందని అన్నారు. ప్రజా సమస్యలు ఏమీ లేనట్లు ఒక నది జలాల విషయం పట్టుకుని బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శలు చేసుకుంటున్నాయని చెప్పారు.

**కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి వస్తే హరీష్ రావుకు బీజేపీలోకి ఆహ్వానం**

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని బహిష్కరించిన పార్టీని ప్రజలే బహిష్కరిస్తారన్నారు. ఏ ప్రభుత్వం అయిన ఐదు ఏళ్లు ఉండాలని కోరుకుంటామన్నారు. ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయకుంటే ప్రజలే కాంగ్రెస్‌కి బుద్ధి చెప్తారని బండి సంజయ్ వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఇంతకు ముందు కూడా బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని ఆరోపించారు... అప్పుడు కూడా కాళేశ్వరంపై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు... అప్పుడెందుకు సీబీఐ ఎంక్వైరీ అడిగారు ... ఇప్పుడెందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నించారు. తాము హైదరాబాద్ పార్లమెంట్ సీటుపై కూడా దృష్టి పెట్టామని తెలిపారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి వస్తే హరీశ్ రావును బీజేపీలోకి తీసుకుంటామని చెప్పారు.







# నూతన విద్యావిధానం రద్దు చేయాలి

- **భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలి.**
- **ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు నిర్బంధాలు దుర్మాగం.**
- **గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా వామపక్ష విద్యార్థి సంఘాల ప్రదర్శన**

**విశాలభారతి,హైదరాబాద్:** విద్యారంగంలో మతోన్మాద ఆరెస్సెస్ ఎజెండా అమలు చేయాలని, విద్యారంగాన్ని కార్పోరేట్, ప్రైవేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేయడానికి దేశంలో నూతన విద్యావిధానం తీసుకుని వస్తున్నారని ఆరోపిస్తూ రైతులు, కార్మికులు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ మద్దతుగా వామపక్ష విద్యార్థి సంఘాలు (SFI AISFPDSUPDSU AIDSOPDSUAISBPDSU(V)) ఆధ్వర్యంలో నారయణ గూడ నుండి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ వరకు విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు టి.నాగరాజు, ఆర్.ఎల్.మూర్తి ( ఎస్ఎఫ్ఐ) ,పుట్టా లక్ష్మణ్(ఎ.ఐ.ఎస్.ఎఫ్),మహేష్(పి.డి.ఎస్.యు), రామకృష్ణ(పి.డి.ఎస్.ఎస్.యు), మల్లేష్(ఎ.ఐ.ఎస్.డి.ఓ), హకీమ్ నవీద్(ఎ.ఐ.ఎస్.బి), ఎ.విజయ్ (పి.డి.ఎస్.యు. విజృంభణ),లు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో విద్యారంగానికి తక్కువ నిధులు ఇచ్చి ,నూతన విద్యావిధానం పేరుతో ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్శిటీలు, విద్యాసంస్థలను నష్టం చేసే చర్యలు చేస్తుందని అన్నారు. నూతన విద్యావిధానం 2020 ఈ దేశంలో విద్యరంగంలో ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతీసి రాష్ట్రాల హక్కులు కాలరాస్తుందని కార్పోరేట్ శక్తుల, వీదేశీ శక్తుల ప్రవేశం దీని ద్వారా మరింత సులభతరం అవుతుంది అని అన్నారు. రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్స్ గత 8 సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్నాయని వాటిని పునరుద్ధరణ చేసి అందరికీ ఫెలోషిప్స్ అందించాలని వారు డిమాండ్ చేశారు.రాజకీయాలు కోసం, ఓట్లు కోసం దేశ. అత్యున్నత పురస్కారం భారతరత్న ఇస్తున్న మోదీ ఈ దేశం కొసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగాని ఎందుకు గుర్తించడం లేదని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, యువతకు స్ఫూర్తి భగత్ సింగ్ కు తక్షణమే భారత రత్న పురస్కారం ఇవ్వాలని అన్నారు.ప్రతి యెటా యువతకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరిశారని ఎడాదికి రెండుకోట్లు చొప్పున 10 సంవత్సరాలలో 20 కోట్లు ఉద్యోగాలు ఎమైయాయని ప్రశ్నించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వారిపై దాడులు, హత్యలు, కేసులు పెరిగాయని ఈడి,సిబిఐలను పంపి బెదిరింపులు చేస్తోందని అన్నారు. దేశ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తూరని అన్నారు.విద్యాసంస్థలలో మత విద్వేషాలు పెంచి కళాశాలలో ,యూనివర్శిటీలలో దాడులు చేస్తున్నారు. ఫీజులు పెంచుతున్నారు. అందరికీ విద్య, అందరికీ ఉపాధి కల్పించకుండా కేవలం మోదీ,ఆదానీ,అంబానీల కోసం పనిచేస్తుందని ఆరోపించారు.ఢిల్లీ సరిహద్దు శంభూ లో పోరాడుతున్న రైతులపై కాశ్మీర్ సరిహద్దులలో వాడే పెలెట్స్ వాడి కాల్పులు జరుపుతున్నారు అన్నంపెట్టే అన్నదాతలను నిర్బంధాలు ప్రయోగించి లాఠీచార్జీ చేసి, కాల్పులు జరిపి,దేశద్రోహులుగా చిత్రికరిస్తున్నారు. తక్షణమే రైతులు డిమాండ్స్ నెరవేర్చాలని అన్నారు. కార్మికుల హక్కులు హరించే నల్ల చట్టాలు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎం.మమత, దామెర కిరణ్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా,రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్,రమ్య ,పి.డి.ఎస్.యు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి శ్రీను,ఎ.ఐ.డి.ఎస్.ఓ. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అరుణ్, కార్యదర్శి నాగరాజు,ఎఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.డి.అన్వర్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా నాయకులు స్టాలిన్, శ్రీమాన్, నాగేందర్, ప్రశాంత్, సుష్మ, నందిని, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోజ్, పి.డి.ఎస్.యు.రాష్ట్ర నాయకులు ఎఐడిఎస్ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నితీష్,కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర నాయకులు అరుణ్, పి.డి.ఎస్.యు.రాష్ట్ర నాయకులు అసిఫ్, గౌతం,నవీన్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కులగణన



మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కులగణన చేయనున్నట్లు ప్రకటించి.. ఆ మేరకు అడుగులు వేసింది. దాదాపుగా ఏపీలో కులగణన పూర్తైనట్లు.. ఇటీవల బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ ప్రకటించారు. తెలంగాణ సర్కార్ కేవలం.. అసెంబ్లీ తీర్మానంతోనే కాకుండా.. కాలపరిమితితో కులగణాంకాలు పూర్తి చేయాలంటున్నారు విశ్లేషకులు. మొత్తానికి.. బీహార్, ఏపీ తర్వాత.. దేశంలో కులగణన చేపట్టబోతున్న మూడో రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది.

**కులగణన తీర్మాణం చరిత్రాత్మకం**
**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

తెలంగాణ అసెంబ్లీలో కులగణన తీర్మానం చరిత్రాత్మకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అసెంబ్లీలో కులగణన తీర్మానంపై చర్చ సందర్భంగా భట్టి మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం సంపద పంచాలని సూచించారు. తెలంగాణలో అన్ని కులాలను గణన చేస్తామని, కులగణనతో పాటు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సర్వే చేస్తామని వివరించారు. సర్వేలో అన్ని వివరాలు పొందుపరుస్తామని, అసెంబ్లీ ఎన్నికల్లో కులగణనపై హామీ ఇచ్చామని, అమలు చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సర్వే అనేది సర్వరోగ నివారిణిలా ఉంటుందని చెప్పారు.

**కులగణన పై రాజకీయాలు వద్దు**
**– బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కులగణనపై రాజకీయాలు చేయెద్దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌అన్నారు. కులగణనపై ఎవరికీ అనుమానం అవసరం లేదన్నారు. అఖిలపక్షాల సలహాలు, సూచనలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఆనాటి సమగ్ర సర్వే వివరాలు ఎందుకు బయటపెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. పదేళ్ల బీసీల లెక్కలు తీస్తే బీఆర్ఎస్ బండారం బయట పెడతామన్నారు. సమగ్ర సర్వే వివరాలు బయటపెడ్తే తమకు ఖర్చు తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎంబీసీలకు వెయ్యి కోట్లు ప్రకటించి వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టలేదని మంత్రి విమర్శించారు. బలహీన వర్గాల కోసమే తమ పోరాటమని ఆయన చెప్పారు. బీసీ మంత్రిత్వ శాఖ కోసమే తాము పోరాటం చేశామన్నారు. 2011 చట్టం చేయకుండానే ఓబీసీల కులగణన జరిగిందని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# 'ఎన్నికల వేళ.. కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్స్ ఫ్రీజ్'

మొదటిపేజీ తరువాయి

స్తంభింపజేశారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. దానిని న్యాయవ్యవస్థ కాపాడాలి. దేశం ఏకపక్ష ప్రజాస్వామ్యం వైపు పయనిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ వద్ద ఖర్చులకు, విద్యుత్ బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు. ఆఫీసులో పనిచేసే ఉద్యోగులకు ఇవ్వడానికి డబ్బులు లేవు. ఈ ప్రభావం భారత్ జోడో న్యాయ్ యాత్ర సహా ఇతర రాజకీయ కార్యకలాపాలపై కూడా పడుతుంది' అని అజయ్ మాకెన్ ఆరోపించారు.

**'అందుకే భవిష్యత్తులో ఎన్నికలు ఉండవని చెప్పా'**

హస్తం పార్టీ బ్యాంకు అకౌంట్లను ఆదాయపు పన్ను శాఖ అధికారులు స్తంభింపజేయడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఈ చర్యను ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 'లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలోని అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఖాతాలను మోదీ ప్రభుత్వం స్తంభింపజేసింది. బీజేపీ సేకరించిన సొమ్మును ఎన్నికల్లో వినియోగిస్తారు. కానీ మేం క్రౌడ్ ఫండింగ్ ద్వారా సమీకరించుకున్న నిధుల్ని అడ్డుకుంటారు. అందుకే భవిష్యత్తులో ఎన్నికలు ఉండవని నేను చెప్పాను. దేశంలో బహుళ పార్టీ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని న్యాయవ్యవస్థను అభ్యర్థిస్తున్నాను' అని ఖర్గే తెలిపారు.

**'ఖాతాలు పునరుద్ధరణ'**

ఈ క్రమంలో ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది కాంగ్రెస్ పార్టీ. దీంతో కాంగ్రెస్ ఖాతాలను పునరుద్ధరించింది ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్. కాంగ్రెస్ అప్పీల్‌పై తదుపరి విచారణ ఫిబ్రవరి 21న జరపనుంది. ఒకవేళ కాంగ్రెస్ ఖాతాలు స్తంభింపజేస్తే ఎన్నికల్లో పోటీ చేయడం కుదరదని తాను ట్రిబ్యునల్‌కు చెప్పినట్లు కాంగ్రెస్ నాయకుడు వివేక్ తన్ఖా చెప్పారు.

**'అందుకే ఖాతాలను స్తంభింపజేశాం'**

అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ తాము పంపిన నోటీసులకు సరిగా స్పందించలేదని జరిమానా కూడా చెల్లించలేదని ప్రకటించింది. అందుకే ఖాతాలను స్తంభింపజేశామని తెలిపింది. 201819లో విధించిన జరిమానా, నోటీసులకు ఇప్పటివరకు స్పందించలేదని వివరించింది. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలకు చెందిన మొత్తం 9 అకౌంట్లు సీజ్ చేసినట్లు పేర్కొంది. ఖాతాలను సీజ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ, అనుబంధ విభాగాలకు ఆదాయ పన్నుశాఖ సమాచారం పంపింది.

# కులగణనపై తీర్మానం కాదు, చట్టం చేయాలి

మొదటిపేజీ తరువాయి

కులగణన చట్టం చేయాలని అసెంబ్లీలో పేర్కొన్నారు. కులగణనను ఏ శాఖతో నిర్వహిస్తారు. ఏవిధంగా చేస్తారో ముందే స్పష్టం చేయాలని, కులగణన విధివిధానాలపై అఖిలపక్షంతో చర్చించాలని పేర్కొన్నారు. కేంద్రం పరిధిలోని అంశంపై రాష్ట్రం ఎలా చట్టం చేస్తుందో తెలపాలని, రిజర్వేషన్లు 50 శాతం మించిపోతే ఏం చేస్తారో స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల్లో చేసిన కులగణనకు న్యాయపరంగా చిక్కులు వచ్చాయని, మన వద్ద అటువంటి చిక్కులు రాకుండా చట్టం ఉండాలన్నారు. జనాభా ఆధారంగా చట్టసభల్లో 50 శాతం బీసీ ఎమ్మెల్యేలు ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు కులగణన తీర్మానంపై సీపీఐ హర్షం వ్యక్తం చేసింది. వెనుకబడిన వర్గాలకు ఈ కులగణనతో లబ్ధి చేకూరుతుందని భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. తాము బీసీ కులగణనను బలపరుస్తున్నట్లు తెలిపారు. కానీ కులగణను తీర్మానంలా కాకుండా బిల్లురూపంలో తీసుకురావాలని తెలిపారు. "రాష్ట్రప్రభుత్వం బీసీ కులగణనపై తీర్మానం కాదు, చట్టం చేయాలి. బీసీ కులగణనకు చట్టబద్ధత ఉంటేనే ఈ కార్యక్రమం ఫలవంతం అవుతుంది. కులగణనపై న్యాయ విచారణ కమిషన్ వేయాలి. బిల్లు కోసం అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి. కులగణన కోసం బిల్లు తెస్తే మా పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని కేటీఆర్ అన్నారు.

# ఆర్థిక మంత్రిగా హరీష్ రావు

విశాలభారతి,హైదరాబాద్:

తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిందన్న విషయాన్ని అధికారులు పూర్తిగా మరిచిపోయారు. ఈ క్రమంలోనే ఇంటర్ ప్రాక్టీకల్ ఎగ్జామ్స్‌లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీష్ ఎగ్జామ్ క్వశ్చన్ పేపర్‌లో బ్లండర్ మిస్టేక్ బయటపడింది. ఇంగ్లీష్ ప్రాక్టీకల్ ప్రశ్నాపత్రంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పేరును తప్పుగా ముద్రించారు. మాజీ మంత్రి హరీష్ రావును తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రిగా పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల తయారీలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అధికారులు.. కనీసం ఇలాంటి చిన్న ప్రశ్నను కూడా తప్పుగా ఇవ్వడమేంటని స్టూడెంట్స్, విద్యార్థులు తల్లిదండ్రులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు నెలల గడిచి.. రాష్ట్ర నూతన ఆర్థిక శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క బాధ్యతలు చేపట్టినప్పటికీ.. అధికారులు మాత్రం క్వశ్చన్ పేపర్‌లో స్టేట్ ఫైనాన్స్ మినిస్టర్‌గా హరీష్‌రావు పేరును ప్రింట్ చేయడంపై ఇంటర్ లెక్చరర్స్ జేఏసీ, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి

# కవిత లిక్కర్‌కేసు మరోసారి వాయిదా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీంలో విచారణ ఈ నెల 28కి వాయిదా పడింది. మద్యం కేసులో సమన్ల జారీని సవాల్ చేస్తూ కవిత వేసిన పిటిషన్‌పై ఇవాళ సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. గతంలో ఆమె పిటిషన్‌ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ పిటిషన్లకు జతచేసిన కోర్టు, ప్రస్తుతం 3 పిటిషన్లపై వేర్వేరుగా విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. మూడు వేర్వేరు కేసులను కలిపి విచారణ చేయడం సబబు కాదని పేర్కొంది. ఈడీ నోటీసులను గతేడాది సుప్రీంకోర్టులో కవిత సవాల్ చేసిన విషయం తెలిసిందే. మహిళల విచారణ వేళ సీఆర్‌పీసీ చట్టం ఉల్లంఘిస్తున్నారన్న కవిత, తదుపరి ఆదేశాల వరకు తనపై చర్యలు లేకుండా చూడాలని పిటిషన్ దాఖలు చేసింది.



# గ్రామాలను సందర్శించిన మండలాభివృద్ధి అధికారి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని పలు గ్రామాలను ఎంపిడివో గంగుల సంతోష్ కుమార్ సందర్శించారు. శుక్రవారం బడా భీంగల్, పెద్దమ్మ కాడి తండా, సికింద్రాపూర్, గోన్ గొప్పుల గ్రామాల్లోని గ్రామ పంచాయితీలని సందర్శించి సిబ్బందితో పారిశుధ్య పనులు, త్రాగు నీటి సౌకర్యాలపై సమీక్ష చేసి, గ్రామంలోని నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు,కంపోస్ట్ షెడ్ లను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గంగ మోహన్, ఎపివో నర్సయ్య, గ్రామాల ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా అధికారిని కలిసిన ఐకెపి ఉద్యోగులు

**బాల్కొండ, విశాల భారతి:** బదిలీపై వచ్చిన నిజామాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయగౌడ్‌ని ఐకెపి ఉద్యోగులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇందులో బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్, వేల్పూర్ మండలాలకి చెందిన ఐకెపి ఉద్యోగులు భీమ్‌గల్ ఎపియం కుంట శ్రీనివాస్, సినియర్ సిసి పురస్తు నరేష్, గంగా సాయిలుతో పాటు వేల్పూర్ సిసి ఏడేల్లి రవి ఉన్నారు.




# ఏపీ కాంగ్రెస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం

- ఈ నెలలోనే విశాఖపట్నం బహిరంగసభ
- విశాఖపట్నంలో జరిగే బహిరంగసభలో మేనిపెస్టో ప్రకటన
- పార్టీ సీనియర్ నేత రఘువీరారెడ్డి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్దీ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ స్టేట్ చీఫ్‌గా షర్మిల పదవి చేపట్టినప్పటి నుంచి ఏపీ కాంగ్రెస్ మళ్లీ పుంజుకునేందుకు షర్మిల గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం రేవంత్ రెడ్డి కూడా బరిలోకి దిగుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. నెలాఖరులోపు విశాఖపట్నంలో బహిరంగసభ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అదే సభలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. ఈ సభకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత షర్మిల రెండు సార్లు విస్తృతంగా పర్యటించారు. అయితే ముఖ్యమైన నాయకులతో ఓ బహిరంగ సభను ఇంకా ప్లాన్ చేసుకోలేదు. షర్మిల తన కుమారుడి వివాహ పనుల్లో బిజీగా ఉన్నారు. పదిహేడో తేదీన వివాహం పూర్తవుతుంది. అందుకే ఇరవై ఐదో తేదీన బహిరంగసభ ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. తిరుపతిలో భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల షర్మిల రేవంత్ రెడ్డిని కలిసి.. ఏపీ రాజకీయాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఏం చేయాలన్న దానిపై మాట్లాడారు. బహిరంగసభలకు తాను హాజరవుతానని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చినట్లుగా చెబుతున్నారు.



# అమరావతి దేవతల రాజధాని

- రాజధానిని విధ్వంసం చేశారన్న చంద్రబాబు, పవన్
- హైదరాబాద్ రాజధానిగా కావాలని అనడం సిగ్గుచేట
- ఐక్యంగా ముందుకెళ్లి.. జగన్‌ను గద్దె దించుతాము

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం తిరోగమనం పాలయ్యిందన్నారు చంద్రబాబు, పవన్. అమరావతి రాజధానిని విధ్వంసం చేశారని, ఇప్పుడు హైదరాబాద్ రాజధానిగా కావాలని అనడం సిగ్గుచేటన్నారు. విపక్షాలన్నీ ఐక్యంగా ముందుకెళ్లి.. జగన్ గద్దె దించుతామన్నారు బాబు, పవన్. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. రివర్స్ పాలనలో ఆంధ్రప్రదేశ్ నాశనమైందన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. అమరావతి దేవతల రాజధాని అని.. అందరి ఆమోదంతోనే అమరావతి పెట్టామన్నారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులు బాధపడుతున్నారని.. ఈ పదేళ్లలో రాజధాని పూర్తయి ఉంటే.. 2లక్షల కోట్ల ఆదాయం వచ్చేదన్నారు బాబు. సీఎం జగన్ ఏపీ నుంచి పరిశ్రమలను తరిమేశారని ఆరోపించారు చంద్రబాబు. ఐదేళ్లలో మూడు రాజధానులన్న వైసీపీ.. ఇప్పుడు నాలుగో రాజధాని హైదరాబాద్ అని మాట్లాడుతోందన్నారు. శాండ్, మైన్, మద్యం అన్నింటా దోచుకుంటున్నారని, విపక్షాలు మీటింగ్స్ కూడా పెట్టుకోకుండా వేధిస్తున్నారన్నారు చంద్రబాబు.కూల్చివేతలతో మొదలైన వైసీపీ ప్రభుత్వం కూలడం ఖాయమన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ప్రజాస్వామ్య విలువలను తాకట్టుపెట్టారని.. వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని చెప్పారు. ప్రతిపక్షాలన్నీ కలిసి రావాలి కోరారు. అమరావతి రైతులపై దాడి బాధ కలిగించిందన్నారు పవన్. ఇసుక రీచ్ లను సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కాదని ఓ కాంట్రాక్టర్ కు జగన్ కట్టబెట్టారని విమర్శించారు పవన్. మైనింగ్‌ను కొందరి కనుసన్నల్లో నడుపుతున్నారని చెప్పారు. క్లాస్ వార్ పై జగన్‌కు భవిష్యత్‌లో గుణపాఠం తప్పదన్నారు పవన్. ఎన్నికల తర్వాత వచ్చేది.. టీడీపీజనసేన ప్రభుత్వం అన్నారు బాబు, పవన్. జగన్‌ను ఇంటికి పంపేందుకు ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.



# తిరుమలలో ఘనంగా రథసప్తమి వేడుకలు

- సూర్య వాహనంపై మలయప్ప స్వామి
- పెద్ద సంఖ్యలో పోటెత్తిన భక్తులు
- కనులారా తికలించిన భక్తులు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సూర్య జయంతిని పురస్కరించుకొని తిరుమాఢ వీధుల్లో విహరిస్తూ శ్రీ మలయప్ప స్వామి సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. తిరుమాఢ వీధుల్లో విహరిస్తున్న మలయప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు అశేష సంఖ్యలో భక్తులు తిరుమాడ వీధులు చేరుకుని గోవిందుడికి మంగళ హారతులు పలికారు.రథసప్తమి వేడుకల్లో ప్రధమ వాహనంగా సూర్య నారాయణుడు సూర్య ప్రభామధ్యస్తుడై దివ్యకిరణ కాంతుల్లో ప్రకాశిస్తూ సూర్యప్రభ వాహనంలో దర్శనమిచ్చారు. సూర్యుడు సకల రోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే కావడంతో సూర్యున్ని సూర్య నారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహా తేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పురాణాలూ పేర్కొంటున్నాయి.ఉదయం 5:30 గంటలకు సూర్యప్రభ వాహనసేవ మొదలైంది. అక్కడి నుండి ఆలయ వాయువ్య దిక్కుకు చేరుకున్నారు శ్రీవారు. సూర్యోదయాన భానుడి తొలికిరణాలు శ్రీ మలయప్ప స్వామి వారి పాదాలను స్పృశించాయి. ఈ ఘట్టంను కనులారా తికలించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు.

# రాప్తాడులో సీఎం జగన్ 'సిద్ధం' సభకు భద్రత పెంపు

- దెందులూరు సభలో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక భద్రతా
- 6 విడతల్లో అభ్యర్థులను ప్రకటించిన జగన్
- రాజ్యసభ ఎన్నికల తరువాత మరికొందరిని ప్రకటించే అవకాశం



ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: సీఎం జగన్ అనంతపురం రాప్తాడు జిల్లా పర్యటనకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో తలమునకలైన సీఎం జగన్ ప్రచారాస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. ఏపీలో ఎన్నికల వేడి రాజుకుంది. టీడీపీ, జనసేనల మధ్య పొత్తుపై ఇంకా స్పష్టత రాలేదు. ఇదే క్రమంలో సీఎం జగన్ తన ఎన్నికల శంఖారావాన్ని పూరించేశారు. ఇప్పటికే 6 విడతల్లో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికల తరువాత మరికొందరిని ప్రకటించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రాప్తాడులో సీఎం సిద్ధం సభ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు పోలీసులు. ఏపీలో ఎన్నికల శంఖారావం పూరించిన సీఎం జగన్..సిద్ధం సభలతో కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు.ఇప్పటికే విశాఖ, దెందులూరులో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేశారు. అయితే ఈనెల 18న అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్ సిద్ధం సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దెందులూరు సిద్ధం సభలో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు అనంతపురం జిల్లా పోలీసులు. సీఎం జగన్ నడుచుకుంటూ వెళ్లే ర్యాంప్, గ్యాలరీలకు మధ్య దూరాన్ని పెంచారు పోలీసులు. దెందులూరు సిద్ధం సభలో సీఎం జగన్.. ప్రజలకు అభివాదం చేసుకుంటూ వెళుతున్న సమయంలో ర్యాంప్ పైకి అభిమానులు, కార్యకర్తలు దూసుకొచ్చారు. ఓ అభిమానైతే అత్యూత్సాహంతో ర్యాంప్‌పైకి దూసుకెళ్లాడు. సీఎం జగన్‌ను హగ్ చేసుకున్నాడు. ఆ అభిమాని చేసిన పనికి ఒక్కసారిగా సీఎం సెక్యూరిటీ కంగుతినింది. దీంతో అలర్ట్ అయిన భద్రతా సిబ్బంది పటిష్ఠమై చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగానే.. సీఎం జగన్ నడుచుకుంటూ వెళ్లే ర్యాంప్ నకి, గ్యాలరీలకు మధ్య మరో రెండు ఫుట్ పాత్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు జిల్లా ఎస్పీ అన్బురాజన్. సీఎం నడిచే ర్యాంప్ నకి ఇరువైపులా ఒక ఫుడ్ పాత్‌పై సీఎం సెక్యూరిటీ.. ఆ తర్వాత మరో ఫుట్ పాత్‌పై స్థానిక పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు ఉన్నతాధికారులు. ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రత ఏర్పాటు చేస్తున్నారు



# నెల్లూరు జిల్లాలో వేల సంఖ్యలో కోళ్లు మృతి

- బర్డ్‌ఫ్లూగా గుర్తించిన ప్రభుత్వం
- కోళ్ల కళేబరాల నుంచి శాంపిల్ సేకరణ
- 3 రోజులపాటు చికెన్ షాపులు మూసివేత

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం రేగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూతో వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాతపడ్డాయి. జిల్లాలోని చాటగుట్ల , గుమ్మళ్ళదిబ్బలో బర్డ్ ఫ్లూ కారణంగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. కోళ్ల కళేబరాల నుంచి శాంపిల్ సేకరించి భోపాల్‌లోని టెస్టింగ్ కేంద్రానికి పంపిన పశుసంవర్ధక శాఖ అధికారులు..బర్డ్ ఫ్లూగా ఫలితాలు రావడంతో అప్రమత్తం అయ్యారు.కోళ్లు మృతిచెందిన ప్రాంతానికి పది కిలోమీటర్ల పరిధి లో 3 రోజులపాటు చికెన్ షాపులు మూసివేయాలని, కిలోమీటర్ పరిధిలో ఉన్న చికెన్ షాప్స్ మూడు నెలల పాటు మూసేయ్యాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారుల్ని గురువారం ఆదేశించారు. నెల్లూరు క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. పొదలకూరు మండలం చాటగుట్ల, కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామాల్లో ఇటీవల ఏవీఏఎన్ ఇన్‌ఫ్లూయెంజాతో కోళ్లు పెద్ద ఎత్తున చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. చనిపోయిన కోళ్ల నమూనాలను పశుసంవర్ధక శాఖ అధికారులు భోపాల్‌లోని పరీక్షా కేంద్రాలకు పంపారు. ఇన్‌ఫ్లూయెంజా నిర్ధారించడంతో వ్యాధి ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం కోళ్లు మృతి చెందిన ప్రాంతానికి పది కిలోమీటర్ల పరిధిలో మూడు రోజుల పాటు చికెన్ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. కిలోమీటర్ పరిధిలో మూడు నెలలు దుకాణాలు తెరవొద్దని ఆదేశించారు.



# వైసీపీకి వరుస షాక్‌లు

- టీడీపీలో చేరిన మాజీ మంత్రి అనుచరుడు
- టీడీపీలోకి వైసీపీ నుంచి చేరికల జోష్
- చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరికలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీలో వైఎస్సార్‌సీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. టీడీపీలోకి అధికార పార్టీ నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా ముఖ్య నేతలు పలువురు చంద్రబాబు సమక్షంలో తెలుగు దేశం కండువాలు కప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు అట్లా చిన్నవెంకటరెడ్డి, సంతమాగులూరు ఎంపీపీ ఏనుబర్ల యలమందలు తన వర్గంతో కలిసి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, ఆయన కుమారుడు, శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య చంద్రబాబుతో భేటీ అయ్యారు. త్వరలోనే టీడీపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. గతం నుంచి ఉన్న పరిచయంతో చంద్రబాబు వారిని సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు.బాచిన చైతన్యకు దర్శి టీడీపీ టికెట్ ఇవ్వాలని చంద్రబాబును గరటయ్య కోరారు. అయితే చైతన్యకు న్యాయం జరుగుతుందని అభయమిచ్చి జనసేనతో పొత్తును ప్రస్తావిస్తూ దర్శిని జనసేనకు కేటాయించే అవకాశం ఉందన్నారు. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని సహకారం అందిస్తానని చెప్పినట్లు సమాచారం. బాచిన గరటయ్య, చైతన్యలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కూడా కలిసి మాట్లాడారు. మరోవైపు గరటయ్య, చైతన్యలను వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం సస్పెండ్ చేసింది. చంద్రబాబును కలిసిన కొద్దిసేపటికే ఆ పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది.

# టీడీపీకి మాజీ కేంద్ర మంత్రి రాజీనామా

- టీడీపీ ఎన్డీయేలోకి వెళ్లడం నచ్చలేదన్నారు
- ఏ పార్టీలో చేరేది లేదని ప్రకటన
- ఆ నిర్ణయం బాధించిందన్న కిశోర్ చంద్రదేవ్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీకి కేంద్ర మాజీ మంత్రి కిశోర్ చంద్రదేవ్ రాజీనామా చేశారు. ఎన్డీయేలో టీడీపీ చేరే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం కోటలో తన రాజీనామా ప్రకటన చేశారు. తాను ఐదేళ్ల క్రితం టీడీపీలో చేరానని.. అప్పట్లో టీడీపీ ఎన్డీయే నుంచి బయటకు వచ్చి బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు వి కిశోర్ చంద్రదేవ్. ఆ విధానాల ప్రభావం వల్లే తాను టీడీపీలో చేరానని చెప్పారు. టీడీపీ ఒంటరిగా ఎన్నికలకు వెళ్లినా గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి వచ్చిన సీట్ల కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని అభిప్రాయపడ్డారు.బీజేపీతో పొత్తుకు టీడీపీ ప్రయత్నిస్తోందనే కారణంతోనే పార్టీకి రాజీనామా చేస్తూ చంద్రబాబుకు లేఖ పంపానని పేర్కొన్నారు. తాను ఏ పార్టీలో చేరనని, స్వతంత్రంగా పోటీచేయడానికి అరకు పార్లమెంటు స్థానం అనువైనది కాదన్నారు. అందువల్ల తటస్థంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మన భిన్నత్వం మధ్య ఐక్యత మన రాజ్యాంగానికి హాల్ మార్క్ అన్నారు. ఇప్పటికే చిన్నాభిన్నమైన సమాజంలో మతోన్మాదులు చీలికలు సృషిస్తున్నారన్నారు.
మతోన్మాదుల బీభత్స పాలనకు తెరలేపడం ద్వారా ఓటు బ్యాంకులను సృష్టించుకోవడమే ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ వన్ పాయింట్ ప్రోగ్రాంగా కనిపిస్తోందన్నారు. తన రాజకీయ జీవితంలో 5వ దశాబ్దంలో.. తాను చూసిన అత్యంత దారుణమైన పరిస్థితి ఇదే అన్నారు. విద్వేష శక్తులతో చేతులు కలపడం సహించరాని విషయం. అధికారం కోసం తన ఆత్మను అమ్ముకోలేను అని రాజీనామా లేఖ రాశారు




# రాజధాని ఫైల్స్ సినిమాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- సెన్సార్ బోర్డు సర్టిపికేట్లు కోర్టుకు సమర్పణ
- స్టే కొనసాగించేందుకు హైకోర్టు నిరాకరణ
- రాజధాని ఫైల్స్ సినిమాకు గ్రీన్ సిగ్నల్

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలకు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధాని ఫైల్స్ సినిమాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ , ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉందని.. గతేడాది డిసెంబర్ 18న సీబీఎఫ్‌సీ జారీ చేసిన ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. సినిమా ప్రదర్శనను తాత్కాలికంగా నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తాజాగా శుక్రవారం విచారణ జరిగింది.సీఎం, ప్రభుత్వం ఇమేజ్‌ను దెబ్బ తీసే విధంగా సినిమా ఉందని పిటిషన్ తరపున లాయర్ కోర్టుకు చెప్పారు.. స్టేను కొనసాగించాలని కోరారు. సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన పత్రాలను పరిశీలించిన హైకోర్టు.. స్టే కొనసాగించేందుకు నిరాకరించింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు జారీ చేశారని.. అయితే స్టే కొనసాగించేందుకు ధర్మాసనం తిరస్కరించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను హైకోర్టు వాయిదా వేసింది. రాజధాని ఫైల్స్ సినిమాను రిలీజ్ చేసేందుకు చిత్ర నిర్వహకులు సన్నాహాలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రధాన అంశంగా రాజధాని ఫైల్స్ సినిమాను భానుప్రకాశ్ తెరకెక్కించగా.. కంఠంనేని రవిశంకర్ నిర్మించారు. వినోద్ కుమార్, వాణీ విశ్వనాథ్ నటించారు.

# జనసేన-టీడీపీ ఓట్ షేర్ చీల్చలేరు

- పొత్తు విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్న నాగబాబు
- ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు
- జనసేన, టీడీపీ మధ్య పొత్తు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీలో ఎన్నికల వాతావరణం వాడీవేడిగా మారుతోంది. నాయకుల వ్యాఖ్యలు మరింత పదునెక్కుతున్నాయి. ఈ క్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రేపటి ఎన్నికల్లో జనసేనటీడీపీ క్యాడర్ ఓట్ల బదిలీ తథ్యం అని స్పష్టం చేశారు. టీడీపీ అభ్యర్థులు నిలబడిన చోట జనసేన కార్యకర్తలు ఓట్లు వేయరని.. జనసేన అభ్యర్థులు నిలబడిన చోట టీడీపీ సహకరించదని ప్రచారం జరుగుతోందని అన్నారు. రెండు పార్టీల శ్రేణులను అయోమయానికి గురిచేయడానికే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎవరేమనుకున్నా, ఎవరు ఎంత గింజుకున్నా జనసేనటీడీపీ ఐక్య ఓట్ షేర్ ను చీల్చలేరని స్పష్టం చేశారు. పొత్తు విజయాన్ని అడ్డుకోలేరని నాగబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని దించే క్రమంలో ఒక ఉమ్మడి భావజాలంతో పార్టీలు ముందుకెళుతున్నప్పుడు క్యాడర్ కానీ, వాళ్లకు ఓట్లేసే వాళ్లు కానీ కలిసివస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమిలోనూ, ఇండియా కూటమిలోనూ అనేక పార్టీలు ఉన్నాయని... ఎవరి ఓటు బ్యాంకు వారికి ఉంటుందని, ఓట్లు చీలే ప్రసక్తే లేదని నాగబాబు ఉద్ఘాటించారు. ఏపీలోనూ జనసేన, టీడీపీ పొత్తులో ఎలాంటి గందరగోళం లేదని అన్నారు.

# ఇలా కుర్చీని మడత పెట్టి'.. నారా లోకేష్

- రాష్ట్ర రాజకీయాల్లో కుర్చీ మడతపెట్టి డైలాగ్
- శంఖారావంలో సభలో కుర్చీ మడతపెట్టిన లోకేష్
- సీఎం జగన్‌పై విమర్శలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్ర రాజకీయాల్లో కుర్చీ మడతపెట్టి డైలాగ్ ఫేస్ అవుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చొక్కాలు మడతపెడితే అంటే.. చంద్రబాబు ఒకడుగు ముందుకేసి కుర్చీ మడత పెట్టి అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నారా లోకేష్ మాత్రం అలా కాదు డైలాగ్ చెప్పడం కాదు.. ఏకంగా కుర్చీని మడతపెట్టి వార్నింగ్ ఇచ్చేశారు. విజయనగరం జిల్లా నెలిమర్లలో జరిగిన శంఖారావం సభలో ఈ ఆసక్తికర సన్నివేశం కనిపించింది. పసుపు సైన్యం, జనసైనికుల జోలికి వస్తే వైఎస్సార్‌సీపీ నేతల్ని ఊరుకునేది లేదన్నారు.'మీరు చొక్కాలు మడతపెడితే.. మేం మీ కుర్చీ మడత పెట్టి సీటు లేకుండా చేస్తాం' అంటూ కౌంటరిచ్చారు. అక్కడితో ఆగకుండా ఎలా చేస్తామో చూపిస్తామంటూ.. ఆ సభలోనే ఓ కుర్చీని మడతపెట్టి చూపించారు. ఉత్తరాంధ్ర ప్రాంతం అమ్మలాంటిదని.. ఈ ప్రాంత ప్రజలకు కష్టపడటం తప్ప మాయామర్మాలు తెలియవన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా, రైతులంటే జగన్‌కు భయమేస్తోందన్నారు. ఆ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్దకు పోలీసులను పంపారన్నారు. ఈ ఐదేళ్లలో మూడు రాజధానులన్నారు.. ఉత్తరాంధ్రలో ఒక్క ఇటుకైనా వేశారా? అని ప్రశ్నించారు. మూడు ముక్కలాట ఆడుతున్న వైఎస్సార్‌సీపీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.చంద్రబాబును అరెస్ట్ చేసి జగన్ మచ్చ తేవాలనుకున్నారని.. ప్రపంచం అంతా చంద్రబాబు అభిమానులు ఎంత మంది ఉన్నారో జగన్ కుట్రతో తేలిపోయిందన్నారు. మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్.. ఇప్పుడేం చెబుతారు? అని ప్రశ్నించారు. దమ్ముంటే ఆ దుకాణాల దగ్గర చర్చ పెట్టుకుందామంటూ సవాల్ చేశారు.. అక్కడికి వచ్చేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు సిద్ధమా? అని ప్రశ్నించారు.



# సిబ్బంది సంక్షేమానికి ఫస్ట్ ప్రియారిటీ

- రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి
- సీపీని కలిసిన పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్

**విశాల భారతి, సిటీ బ్యూరో:** రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి ని పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ సీహెచ్‌భద్రారెడ్డి, ఇతర సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి రావాల్సిన టీఏలు, సరెండర్లు, పీఆర్సీ బకాయిలు, డీఏ ఏరియర్స్ ఫండ్స్‌బకాయిల గురించి సీపీ దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన సీపీ తరుణ్‌జోషి సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, వెంటనే బకాయిలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రాచకొండ సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా సిబ్బంది సమస్యలపై ఎప్పటికప్పుడు రివ్యూ చేసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో కృష్ణా రెడ్డి, ప్రసాద్ బాబు ఉన్నారు.

# ప్రియాంకా గాంధీకి అస్వస్థత .. ఆస్పత్రిలో చేరిక

## కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర



**విశాల భారతి,నేషనల్ బ్యూరో:** కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినట్లు ఆమె 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు. ''ఉత్తరప్రదేశ్‌లో జరగబోయే భారత్ జోడో న్యాయ యాత్ర కోసం ఎంతగానో ఎదురు చూశా. కానీ, ఈరోజే అనారోగ్యం వల్ల ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. కోలుకున్న వెంటనే నేను యాత్రలో పాల్గొంటా' అని ఆమె పోస్ట్ చేశారు. మణిపుర్ నుంచి ముంబయి వరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర' కొనసాగుతోంది. ప్రస్తుతం బిహార్‌లో ఉన్న ఈ యాత్ర.. శుక్రవారం రాత్రికి ఉత్తరప్రదేశ్ చేరనుంది. యూపీలో రాహుల్‌తో కలిసి ప్రియాంక కూడా పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ ఇదివరకే ప్రకటించింది. ఇప్పుడు ఆమె అనారోగ్యానికి గురవడంతో యాత్రలో పాల్గొనలేకపోతున్నట్లు తెలిపారు.

**ఎన్నికల ముందు స్తంభించిన కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు..**

నేటి నుంచి ఫిబ్రవరి 21 వరకు, ఆ తర్వాత 24, 25వ తేదీల్లో రాహుల్ యాత్ర యూపీలో కొనసాగనుంది. మరి ప్రియాంక ఇందులో ఎప్పుడు పాల్గొంటారన్న దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. కాగా.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇదే రాష్ట్రంలోని రాయ్‌బరేలీ స్థానం నుంచి ఆమె పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.

గత కొన్నేళ్లుగా ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికలకు ఆమె నామినేషన్ వేశారు. అయితే, రాయ్‌బరేలీ నుంచి గాంధీ కుటుంబసభ్యులే పోటీ చేస్తారని సోనియా సూచనప్రాయంగా వెల్లడించారు. దీంతో అక్కడినుంచి ప్రియాంక పోటీ ఖాయమనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.




# సీపీఎస్ విధానం రద్దు చేయాలి

- టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్
- హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంప్లాయీస్ ఆందోళన

**విశాల భారతి, సిటీ బ్యూరో:** సీపీఎస్‌విధానం రద్దు చేయాలని టీఎన్జీవో హైదరాబాద్‌జిల్లా అధ్యక్షుడు డా.ఎస్. ఎమ్. హుస్సేని (ముజీబ్) డిమాండ్ చేశారు. శుక్రవారం ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు, టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘం ఆదేశాల మేరకు హైదరాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యవర్గం, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ.. ఇన్‌కమ్ ట్యాక్స్‌పరిమితి రూ. 10 లక్షలకు పెంచాలని, కేంద్ర సంస్థలను ప్రైవేటీకరణ విధానం పూర్తిగా మానుకోవాలని డిమాండ్‌చేశారు. 6, 956 స్టాఫ్ నర్సులకు, 16, 604 పోలీస్ కానిస్టేబుల్స్ ను నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆందోళన కార్యక్రమానికి అనుమతించిన కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌ఉద్యోగులని రెగ్యులరైజ్ చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, శ్రీనివాస్, ఉమర్ ఖాన్, కురాడి శ్రీనివాస్, నరేశ్‌కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ శైలజ, జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియట్ అధ్యక్షుడు కేఆర్‌రాజ్ కుమార్, సభ్యులు సుజాత, ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీమ్ ఖురేషి, సుమారు 50 యూనిట్ల ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీతో పొత్తు ఉన్నా.. ఆ టికెట్ మాదే

- ఎమ్మెల్యేలు పార్టీ మారే ప్రసక్తే లేదు
- సంజయ్‌తో అయ్యేది లేదు.. పొయ్యేది లేదు
- మల్కాజిగిరి ఎంపీ టికెట్ బీఆర్ఎస్ పార్టీకే
- ప్రభుత్వం కక్ష సాధించాలనుకుంటే ఏం చేయలేను
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



**విశాలభారతి,హైదరాబాద్:**
పార్లమెంట్ ఎన్నికల వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకుని బరిలోకి దిగుతాయని ఇటీవల స్టేట్ పాలిటిక్స్‌లో పెద్ద ఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదని బీజేపీ కీలక నేతలు తేల్చి చెబుతుండగా.. బీఆర్ఎస్ లీడర్లు మాత్రం బీజేపీతో పొత్తు విషయంపై నోరు విప్పడం లేదు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు వార్తలకు మరింత బలం చేకూరింది. ఇదిలా ఉండగానే బీజేపీతో పొత్తుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మల్లారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరూ బీజేపీతో టచ్‌లో లేరని.. మా ఎమ్మెల్యేలు పార్టీ మారే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటే.. మా ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బండి సంజయ్ ఎందుకు మాట్లాడతారని ప్రశ్నించారు. బండి సంజయ్‌తో అయ్యేది లేదు.. పొయ్యేది లేదని ఎద్దేవా చేశారు. ఒకవేళ బీజేపీతో పొత్తు ఉన్న.. అలయెన్స్‌లో భాగంగా మల్కాజిగిరి ఎంపీ టికెట్ బీఆర్ఎస్ పార్టీకేనని స్పష్టం చేశారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ 'భద్రంగా' ఉందంటూ పరోక్షంగా తన కొడుకు భద్రారెడ్డికే వస్తుందని మల్లారెడ్డి హింట్ ఇచ్చారు. నా కుమారుడికి టిక్కెట్ ఇస్తే ఫ్యామిలీ పాలిటిక్స్ అని ప్రచారం చేయడం కరెక్ట్ కాదన్నారు. తన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కుటుంబం వేరు.. మా కుటుంబం వేరని క్లారిటీ ఇచ్చారు. మా యూనివర్సిటీల్లో అక్రమ కట్టడాలు ఉంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చన్నారు. కానీ, ప్రభుత్వం తమపై కక్ష సాధించాలనుకుంటే నేను ఏం చేయలేనని పేర్కొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- కులగణనకు బీఆర్ఎస్ సపోర్ట్
- సర్వేకు ఇన్ని పదాలు వాడితే గందరగోళం
- ఒక స్పష్టమైన పేరుతో ప్రజల్లోకి వెళ్లాలి
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. శుక్రవారం శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్ కులగణన తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ, సీపీఐ, ఎమ్ఐఎమ్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు కూడా మద్దతు ఇచ్చారు. దీనిపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రభుత్వం కులగణన, జనగణన, సర్వే చేస్తామంటోందని తెలిపారు. అయితే, సర్వేకు ఇన్ని పదాలు వాడితే గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. ఒక స్పష్టమైన పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. అంతకుమందు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలం యల్కుర్తి గ్రామంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా అనుమతి ఇవ్వడం జరిగిందని, 2016లో అప్పటి కేంద్ర మంత్రి వద్దకు వెళ్లి అడిగి ఆ స్కూల్‌ను తీసుకొచ్చామని అన్నారు. 2017లో అగ్రిమెంట్ కూడా జరిగిందని, 49 ఎకరాల 32 కుంటలకు ల్యాండ్ ప్రపోజల్స్ పంపించామని అన్నారు. కానీ, ఇటీవల స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో మంజూరు అయిన సైనిక్ స్కూల్‌ను తరలించి సికింద్రాబాద్ కంట్రోన్ మెంట్‌లో ఏర్పాటు చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసిందని అన్నారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన సైనిక్ స్కూల్‌ను తరలించకుండా అక్కడే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కడియం కోరారు.



# శభాష్.. వరలక్ష్మి ..

- పట్టిన పట్టు విడవకుండా లక్ష్యసాధన
- భర్త ప్రోత్సాహంతో గురుకుల టీచర్‌గా ఎంపిక
- సీఎం చేతుల మీదుగా నియామక పత్రం



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** పెళ్లైన మహిళలు వారి కెరీర్‌పరంగా లక్ష్యాలను సాధించడంలో అవరోధాలు, ఆటంకాలు ఎదురవుతూ ఉంటాయి. పెండ్లి తర్వాత పిల్లలు.. సంసార బాధ్యతలు ఉన్న మహిళలు అడుగడుగునా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అయితే ఒక మహిళ మాత్రం భర్త ప్రోత్సాహంతో గురుకుల టీచర్‌ఉద్యోగం సాధించి శభాష్‌అనిపించుకుంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం గుర్తూర్ గ్రామానికి చెందిన గాయల వరలక్ష్మి అందరి లాగే సాధారణ గృహిణి. అయితే వెల్తూరి మల్లేశంతో వరలక్ష్మి పెళ్లయ్యే నాటికే ఉన్నత విద్య పూర్తి చేసింది. వివాహనంతరం పలుమార్లు ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి సాధించలేకపోయింది. కానీ ఆమె కుంగిపోకుండా.. ఈ సారి లక్ష్యం మిస్‌కావొద్దని నిర్ణయించుకుంది. భర్త మల్లేశం ప్రోత్సాహంతో ఎలాగైనా ఉద్యోగం సాధించాలనుకుంది. అప్పటికే వారికి ఇద్దరు పిల్లలు. పిల్లల సంరక్షణ బాధ్యత ఉన్నా.. వరలక్ష్మి తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించి మల్లేశం ఆమెను ప్రోత్సహించాడు. అనుకున్నది అనుకున్నట్లుగా పట్టిన పట్టు విడవకుండా ఈ సారి (టీఆర్‌ఈఐఆర్ బీ) బోర్డు నియామక జాబితాలో ప్రభుత్వ గురుకుల ఎంపికై లక్ష్యాన్ని సాధించింది వరలక్ష్మి. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కొత్తగా ఎంపికైన ప్రభుత్వ గురుకుల టీచర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రం అందుకుని నేటి యువతకు ఆదర్శంగా నిలిచింది వరలక్ష్మి. కష్టపడి చదివి మంచి ర్యాంకు తో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ.. తన భర్త మల్లేశం ప్రోత్సాహం వలనే తాను ఈ ఉద్యోగం సాధించానని ఆమె గర్వంగా చెప్పారు.



# కిలో మీటర్ కమిషన్ పెంచండి

- ఓలో, ఉబర్ సంస్థలకు, ప్రభుత్వానికి క్యాబ్ డ్రైవర్ల విజ్ఞప్తి
- కమిషన్ పెంచాలంటూ క్యాబ్ యజమానులు, డ్రైవర్ల ధర్నా

**పటాన్ చెరు,విశాలభారతి:** ఓలో, ఉబర్ క్యాబ్ సంస్థలు కారు క్యాబ్ లకు కిలోమీటర్ రేట్ పెంచాలని పటాన్ చెరు కేంద్రంగా పనిచేస్తున్న క్యాబ్ యజమానులు, డ్రైవర్లు వాటి సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. శుక్రవారం పటాన్ చెరు మండల పరిషత్ ఆవరణలో ఓలో, ఉబర్ క్యాబ్ సంస్థలు కిలోమీటర్ చొప్పున రేటు పెంచాలని డిమాండ్ చేస్తూ 30 మందికి పైగా క్యాబ్ యజమానులు, డ్రైవర్లు ధర్నా చేపట్టి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓలో, ఉబర్ క్యాబ్ సంస్థలు క్యాబ్ లతో రోజువారీగా కమిషన్ బేసిక్ తో నడుపుతున్నామని అన్నారు. ఈ రెండు సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల కిలోమీటర్ కు 13, 14 రూపాయలు చెల్లిస్తుందని, అదేవిధంగా సిటీ బయటకు వాహనాలు వెళితే కిలోమీటర్ కు 9 రూపాయలు చెల్లిస్తుందని చెప్పారు. అలాగే సిటీ చుట్టుపక్కల నుండి ఎయిర్పోర్ట్ కు క్యాబ్ వెళితే కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. రోజువారీగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ రేట్లతో పోలిస్తే క్యాబ్ సంస్థలు కిలోమీటర్ కు మాకు చెల్లిస్తున్న కమిషన్ సరిపోవటం లేదని, నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాబ్ సంస్థలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి క్యాబ్ లకు కిలో మీటర్ చొప్పున 30 రూపాయలకు పైగా చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. క్యాబ్ ల కమిషన్ తక్కువ రావడంతో పెరిగిన నిత్యవసరాలతో ఎంతగానో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని క్యాబ్ సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబ్ యజమానులు, డ్రైవర్లు గౌతం, ప్రసాద్, రాందాస్, నాయుడు, రాజు, కృష్ణ, సయ్యద్, బబ్లు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సభా కార్యకలాపాలను ఏకపక్షంగా నిర్వహణ

- బీఏసీలో చెప్పని అంశాలపై ఎందుకు చర్చ
- అసెంబ్లీలో ఏం జరుగుతుందో సమాచారం లేదు
- కులగణనకు మద్దతు ఇస్తున్నాం
- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ



**విశాలభారతి,హైదరాబాద్:** రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. సభా కార్యకలాపాలను కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా నిర్ణయిస్తుందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సభా సాక్షిగా తన అసంతృప్తిని వెల్లగక్కారు. పార్టీలను విశ్వాసంలోకి తీసుకోనప్పుడు బీఏసీ ఎందుకు అని సూటిగా ప్రశ్నించారు. బీఏసీలో చెప్పని అంశాలపై ఎందుకు చర్చ పెట్టారని నిలదీశారు. సభలో బిజినెస్ ఏముంటుందో ముందుగా తెలియడం లేదన్నారు. 13వ తేదీ వరకు మాత్రమే బీఏసీ సమావేశాల్లో చర్చించారన్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఏం జరుగుతుందో సమాచారం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనకు తాము మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదురుకాకుండా చూడాలన్నారు. అలాగే సమగ్ర సర్వే వివరాలతో ఎవరికి ప్రయోజనం కలిగిందో ప్రభుత్వం వెల్లడించాలన్నారు.



# సమ్మక్క, సారలమ్మ సన్నిధిలో ఝాన్సమ్మ

- తల్లులను దర్శించుకుని మొక్కుల చెల్లింపు
- ఎంతో సంతోషాన్నిచ్చిందన్న పాలకుర్తి సమ్మక్క

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి శుక్రవారం మేడారం సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారు. ముందుగా మేడారం వెళ్లే మార్గ మధ్యలో గట్టమ్మతల్లి ని దర్శించుకొని ఝాన్సీరెడ్డి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారం వెళ్లారు. సమ్మక్క, సారలమ్మ పూజారులు ఝాన్సమ్మకు మేళా వాయిద్యాలతో స్వాగతం పలికి, ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఝాన్సీరెడ్డి ఆమె నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సస్యశామలం కావాలని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నానన్నారు. తల్లుల దర్శనం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో జాతర ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని చెప్పారు. ఎవరికి ఏ ఆటంకం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా కాంగ్రెస్‌సీనియర్ నేత, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా ఎం.రమేశ్, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, నెహ్రూ నాయక్ మాలోత్‌ను నియమిస్తూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. సిరిసిల్ల రాజయ్య వరంగల్ (ఎస్‌సీ) పార్లమెంట్ స్థానం నుంచి 15వ లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని నూతన కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ కొత్త కమిషనర్ గా సత్యనారాయణ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 20232024 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా ఇంటిపన్ను, వ్యాపార లైసెన్స్ లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ అభివృద్ధిని, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నాతాధికారులు, స్థానిక ప్రజల సమిష్టి కృషితో ముందుకెళ్తామని సత్యనారాయణ రెడ్డి తెలిపారు.



నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన బచ్చలకూరి ప్రకాష్ కి ఎంఆర్ పిఎస్, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ సీనియర్ నాయకులు యడవల్లి చంద్రయ్య , ఇంజమూరి బ్రహ్మం , ఇంజమూరి శ్రీను , వూటూక్కారి భార్గవ్ సైదులు , ఇంజమూరి నాగేష్ , నన్నెపంగ నాగేష్ , ఇంజమూరి వీరబాబు నన్నెపంగ సైదులు మరియు సిరికొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ నూతన ఎస్సైగా జూకరి సైదులు




**నూతనకల్, విశాలభారతి:**నూతనకల్ నూతన ఎస్సైగా జూకూరి సైదులు శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు.సైదులు గతంలో నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ లో పనిచేశారు. నూతనకల్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న సిహెచ్ నరేష్ సూర్యాపేట ఎస్పీ ఆఫీస్ కి బదిలీ అయ్యారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సైదులుకి పోలీస్ సిబ్బంది స్వాగతం తెలియ జేశారు.



# వైష్ణవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

- **వైష్ణవి మృతి పై సమగ్ర దర్యాప్తు చేయాలి**
- **కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి.**

**సూర్యాపేట,విశాలభారతి:**ఇటీవల ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న దగ్గుబాటి వైష్ణవి అనుమానస్పదంగా మృతి చెందిన వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వైష్ణవి మృతి పై సమగ్ర దర్యాప్తు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైష్ణవి తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకట్రావు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన వైష్ణవి ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా ఉండాల్సిన సమయంలో అకస్మాత్తుగా మృతి చెందినందున వారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.వైష్ణవి కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వైష్ణవి మృతి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేసినట్లు,కుటుంబం లో ఒకరికి ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగం ఇవ్వనున్నట్లు, ఎక్స్గ్రేషియా కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామని, వైష్ణవి మృతికి సంబంధించిన సమగ్ర దర్యాప్తు కొరకు విచారణ అధికారిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి నియమించినట్లు కలెక్టర్ తెలిపారని అన్నారు. కలెక్టర్ ని కలిసిన వారిలో వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుబాటి వెంకన్న,భాగ్యమ్మ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగురి గోవిందు,టిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి పరశురాములు, నాయకులు సూరయ్య, మామిడి సుందరయ్య తదితరులు ఉన్నారు.



# గ్రామీణ బంద్ విజయవంతం

- **పంటకు గిట్టబాటు ధర కల్పించాలి**
- **న్యూ డెమోక్రసీ పెద్దింటి రంగారెడ్డి**
- **వచ్చే ఎన్నికల్లో బీజీపీకి తగిన గుణపాఠం చెప్పాలి**
- **రైతు సంఘం నేత కందాల శంకర్ రెడ్డి**

**నూతనకల్ విశాలభారతి:**రైతులు పండించిన పంటకు గిట్టబాటు ధర కల్పించాలని, కార్మిక వ్యతరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలనీ తలపెట్టిన గ్రామీణ బంద్ కార్మిక సమ్మె సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట దంతాలపల్లి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న వారు పోరాటానికి మద్దతుగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రైతు సంఘం నాయకులు కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి మతోన్మాద విధానాలను ఖండిస్తూ భారత రాజ్యాంగాన్ని రక్షించాలని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, జిల్లా నాయకులు దేశోజు మధు, మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్న అశోక్ ,దగ్గుల మల్లయ్య, బాణాల వెంకట్ రెడ్డి, సిపిఎం నాయకులు కూసు సైదులు, బొజ్జ శ్రీను, తొట్ల లింగయ్య ,బొజ్జ విజయ్ గజవెల్లి శ్రీనివాస్ రెడ్డి ,సాయి రెడ్డి , పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను,ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మె చేపట్టారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, డిఫెన్స్ బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ లాంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలో సిఐటియు, ఎఐటిసి, రైతు సంఘాల ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ రహదారిపై పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా రైతాంగ కార్మిక ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి వాటిని గాలికి వదిలేసారని ముఖ్యంగా స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి పేదవారు బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామని చెప్పి తర్వాత మాట మార్చాలని ఎద్దేవా చేశారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని కార్మికుల నిజ వేతనాలు మాత్రం 20 శాతానికి తగ్గిపోయాయని అన్నారు నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయని ఆగ్రహం వ్యక్తం చేశారు 2023 వ సంవత్సరంలో కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను పారిశ్రామిక వేత్తలకు కంపెనీ యాజమాన్యాలకు కట్టు బానిసరిగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నదని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగ నమ్ముతున్నదని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ (ఎన్.ఎం.పి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదని ఉద్యోగ కార్మికుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యాచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెట్టడం చట్ట వ్యతిరేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని అన్నారు కార్మికులకు కనీస వేతనం రూ.26000/లు నిర్ణయించి చట్టబద్ధంగా కార్మికులకు రావలసిన హక్కులతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉత్యాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన యజెండాను ముందుకు తీసుకెళ్తుందని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వమే మతతత్వ విధానాలకు పాల్పడడం చట్ట విరుద్ధమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ రైతు సంఘం జిల్లా నాయకులు ఏ భాస్కర్ రెడ్డి కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎంజె ప్రకాష్ కారత్, సిఐటియు నాయకులు ఏం సత్యనారాయణ ఏఐటియుసి నాయకులు గువ్వల రాజు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇల్లూరి భాస్కర్ జే ఆశీర్వాదం బి మాల్యాద్రి యాదగిరి వెంకటకృష్ణ మహమ్మద్ జాఫర్ బాయ్ బి శంకరయ్య జల యాదయ్య మరియు ఆటో రంగం భవన నిర్మాణరంగం, మున్సిపల్ రంగం, హమాలిరంగం, ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# రూ.35.17కోట్ల బడ్జెట్ కు ఆమోదం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనులకు కేటాయించిన రూ.35.17 బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మొత్తం పుర ఆదాయం రూ.28.87 కోట్లు కాగా, వివిధ వివిధ గ్రాంటుల ద్వారా ఆదాయం రూ.4 కోట్ల 80 లక్షలు, హరిత బడ్జెట్ రూ.2 కోట్ల 88 లక్షలుగా వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కృషి చేస్తామన్నారు. 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన, మైనార్టీ ప్రజల అభివృద్ధికి, మురికి వాడ అభివృద్ధికి కేటాయింపులు చేశామన్నారు. తొర్రూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం, హెచ్ ఎం డి ఏ ఫండ్ ఖర్చు వివరాలు, సీ ఎస్ ఆర్ ఫండ్ ద్వారా రోడ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అభివృద్ధికి ప్రత్యేక నిధి పెద్ద వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి, హరిత హారం, ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమలు వంటి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ హరిత ధన్ రాజ్ గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికే ఐలయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, అకౌంటెంట్ ఉషా కుమారి, సానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్

## ప్రో.పి.చంద్రశేఖర్



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ECE), విభాగం ప్రొపెసర్ పైడిమర్రి చంద్రశేఖర్ ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ వీసీ ప్రో. రవీందర్ నుండి నియామక పత్రము అందుకున్నారు. అయిన ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. అయిన గతంలో ప్రతిష్టాత్మక అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు. ఇనిస్ట్యూట్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (IETE న్యూ ఢిల్లీ) వారు ప్రదానం చేసే ప్రో.కె.శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డ్ 2023 అందుకున్నారు. ఈ అవార్డ్స్ ఐఐటి,ఎన్ ఐటి లాంటి సంస్థల్లో పనిచేసే ప్రొపెసర్స్ కు వచ్చేవి అలాంటి అవార్డ్ ప్రో.చంద్రశేఖర్ కు వరించింది. గత ఐదు సంవత్సరాలు బోదన పరిశోధన రంగాల్లో అందిస్తున్న విశేష సేవాలకు గాను అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు.అయిన గతంలో విభాగం హెడ్,బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, డైరెక్టర్ ఆఫ్ ఈవ్యాలువేషన్ గా పనిచేశారు.మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్స్ పూర్తి చేసి మరొక ప్రాజెక్టును చేస్తున్నారు.15 మంది విద్యార్థులకు పీహెచ్డీ లు పూర్తి చేశారు. ప్రో. చంద్రశేఖర్ కు పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు,విద్యార్థులు ప్రో.చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడిగడ్డ పాపం బిఆర్ఎస్ పార్టీదే

- **ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు**
- **బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు**
- **9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు**
- **కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్**



**రామన్నపేట,విశాలభారతి:**మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ విమర్శించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని అన్నారు. మాజీ సీఎం కేసిఆర్ నల్లగొండ సభలో మాట్లాడిన తీరు దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరంలో బిఆర్ఎస్ హయాంలో అనేక ప్రభుత్వం పాఠశాలలు మూతపడ్డాయని, లేక ఉంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురు చూశారని అన్నారు. పేరుకే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన బోధించడానికి ఉపాధ్యాయులు లేక గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, రాష్ట్ర ప్రజలను అప్పులపాలు చేసిందని విమర్శించారు.లక్షలాదిమంది నిరుద్యోగులు కష్టపడి కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు వెచ్చించి పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీలతో అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ పాపం బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. 9 ఏళ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుకోనే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో టిఆర్ఎస్ పార్టీని నమ్మబోరని తెలిపారు. 9 ఏండ్ల పాలనలో సూపర్ అనేక తప్పిదాలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, మోసం చేసిన పార్టీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు.

# బీజేపిది రైతు వ్యతిరేక పాలన

- **పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపికి ఓటమి తప్పదు**
- **కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చెరు,విశాలభారతి:**కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం రైతు వ్యతిరేక పాలన సాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నీళ్ల మధు ముదిరాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెళ భాగంగా చిట్కుల్ గ్రామంలో నీలం మధు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ వారి పొట్ట కొడుతుందని మండి పడ్డారు. కనీస ధర లభించకపోవడంతో రైతులు జాతీయ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారన్నారు. పంట పండించే రైతులకు కనీస మద్దతు లేకపోవడంతో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. రెండు లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ శక్తులకు మాఫీ చేసి కార్మిక, కర్షకుల పొట్టకొడుతున్నారన్నారు. మతతత్వ పార్టీగా ప్రజల్లో మతవాదాన్ని రేకెత్తిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తుందని అన్నారు. ఇలాంటి మతతత్వ పార్టీని ప్రజలు నమ్మరని, పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని నీలం మధు హెచ్చరించారు.

# మాదిగల జోడయాత్రను విజయవంతం చేయాలి

## తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పేరాల ప్రవీణ్



**నూతనకల్ విశాలభారతి:**మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఫిబ్రవరి 21 నుంచి మాదిగల జోడయాత్ర తొలి విడత ప్రారంభం కాబోతుందని తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాల ప్రవీణ్ కుమార్ పత్రిక సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడమర్తి రవి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం ఫిబ్రవరి 21 నుంచి మాదిగల జోడయాత్ర తొలి విడత కాబోతుందని ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి మాదిగల జోడయాత్ర చేస్తామని పేర్కొన్నారు. కింది కులాలకు ఉపయోగపడని ఎన్నో చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపచేశారని కానీ మూడు దశాబ్దాల మాదిగ ఉద్యమాన్ని మాదిగల కోరికను నీరుగారుస్తూ కమిటీలతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.తెలంగాణ రాష్ట్రంలో "మాదిగల పంతం _ బిజెపి అంతం" అనే నినాదంతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజవర్గం జేఏసీ నాయకులు నజీర్, వెంకటేష్,మధు, సురేష్, బాబుతదితరులు పాల్గొన్నారు



# సాయిబాబా దేవాలయంపై చేసిన ఆరోపణలు అవాస్తవం

- **ఉపేంద్ర శర్మను డబ్బులు అడిగినందుకే అధ్యక్షుడిపై నిందారోపణలు**
- **సాయి సేవ సమితి ట్రస్టు సభ్యులు**

**సూర్యాపేట, విశాలభారతి:**గత 28 సంవత్సరాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సాయిబాబా దేవాలయాన్ని ఎంతో పవిత్రంగా అభివృద్ధి పథంలో నిర్వహిస్తున్నామని ఇటీవల దేవాలయంలో పనిచేసే గుమస్తా చేసిన నిందారోపణల్లో వాస్తవం లేదని సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, ఉప్పల రాజేంద్రప్రసాద్ లు అన్నారు. దేవాలయంలో పనిచేసే ఉపేంద్ర శర్మ దేవాలయం డబ్బులు సుమారు 3 లక్షల రూపాయలు వాడుకున్నాడని అవి అడిగినందుకు దేవాలయంపై, అధ్యక్షుడిపై నిందారోపణలు చేస్తున్నారని అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత 28 సంవత్సరాలుగా శ్రీ సాయి సేవ సమితి ట్రస్టు దేవాలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ పూజా కార్యక్రమాల నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తుందన్నారు. ఉపేంద్ర శర్మ దేవాలయంపై అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ పై నిందారోపణలు చేయడం సరికాదని ఏదైనా అనుమానాలు ఉంటే కమిటీ వద్ద నివృత్తి చేసుకోవాలన్నారు. దేవాలయంలో ప్రతి గురువారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు వస్తుంటారని వారిని అడిగితే వంటకు ఉపయోగించే బియ్యం ప్రభుత్వ బియ్యమా మంచి బియ్యమా అనేది తెలుస్తుంది అన్నారు. అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ తన పూర్తి సమయాన్ని కేటాయించి ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఉపేందర్ శర్మ డబ్బులు అడిగినందుకే ఉద్దేశపూర్వకంగా దేవాలయ అధ్యక్షుడు పై ఆరోపణలు చేస్తూ దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు సభ్యులు రేఖ సత్యం, నూక వెంకటేశం, పోలా చిన్న పురుషోత్తం, పటేల్ నరసింహ రెడ్డి, నీల లక్ష్మయ్య, ఉప్పల సత్యనారాయణ, శ్రీరామ్ కృష్ణారావు, యాద కిరణ్, గజ్జల మురళి, శంకర్ లాల్, పోతుగంటి మల్లికార్జున్, గజ్జల జనార్ధన్ తదితరులు ఉన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారుల బదిలీలో భాగంగా తొర్రూర్ పట్టణ నూతన డిఎస్పీగా వి. సురేష్ నియమితులైన సందర్బంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డీస్పీ జి. వెంకటేశ్వర బాబు హైదరాబాద్ కు బదిలీ అయ్యారు.

# రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి.

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య**




**మరిపెడ, విశాలభారతి:** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భారతదేశ ఆర్థిక సర్వభామ అధికారాన్ని కట్టబెడుతుందని, అంతేగాక దేశంలో మతతత్వ విధానాలను అమలు చేస్తూ రైతు, వ్యవసాయ కార్మిక, అసంఘటితరంగా కార్మికుల, స్కీం వర్కర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె లో భాగంగా గ్రామీణ భారత్ బందును మరిపెడలో నిర్వహించారు. అంగన్వాడిలు, ఆశ వర్కర్లు, మున్సిపాలిటీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పశుమిత్ర కార్మికులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, ఇతర సంఘీతంగా కార్మికులు భారీ ఎత్తున ఈ సమ్మెలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక ప్రభుత్వ హాస్పటల్ నుండి కార్గిల్ సెంటర్ మీదుగా రాజీవ్ గాంధీ బొమ్మ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కార్మికుల భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో జరిగిన రాస్తారోకో రహదారి బందు నిర్వహించారు. అనంతరం అలవాల వీరయ్య మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్కచేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటలు పని చేసిన కార్మికునికి 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని చట్టాలు చెబుతున్న వాటిని అమలు చేయకుండా ఉన్న చట్టాలను రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అలాంటి కుట్రలను కార్మికుల లోకం తిప్పికొడుతుందని ఆయన హెచ్చరించారు. అంతేగాక రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఢిల్లీ నడిబొడ్డున రైతులు ఆందోళన చేస్తుండగా వారిపై పైశాచికంగా దాడులు చేస్తూ నిర్బంధ సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్ర, సిపిఐ మండల కార్యదర్శి మారగానీ బాలకృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, పశు మిత్ర సిఐటియు అనుబంధ సంఘం నాయకురాలు ఎం పుష్పాంజలి, అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు ఆసియా, కోశాధికారి సునీత తదితరులు ఉన్నారు.



## గృహప్రవేశానికి హాజరైన నాతరి స్వామి

**మంచిర్యాల, విశాల భారతి:** బెల్లంపల్లి పట్టణం 32వ వార్డు బాబు క్యాంప్స్ బస్తిలోని "నరేష్ గ్రాఫిక్స్" నల్ల లలితాదేవి మొండయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి హాజరయ్యారు. ఆయనతో పాటు 32వ వార్డు కౌన్సిలర్ నీలి కృష్ణ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజీరాల రాజం, యువజన కాంగ్రెస్ నాయకులు గుడిసెల శివకుమార్, యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కో'ఆర్డినేటర్ బాలు యాదవ్ ప్రవీణ్ భాస్కర్ పాల్గొన్నారు



## మోదీ గద్దె దిగేంత వరకు పోరాటం ఆగేది లేదు.

**సూర్యాపేట, విశాలభారతి** మోదీ గద్దె దిగేంత వరకు పోరాటం ఆగేది లేదని ఎస్ కె ఎస్, కార్మిక సంఘాల నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొని మాట్లాడారు. కార్మిక, కర్షక సంఘాల సమ్మె సంధర్భంగా బిజెపి ప్రభుత్యం కేంద్రం లో అధికారము లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల లను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేసిందని, పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడు లను తెచిందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి కంపెనీ వ్యవసాయానికి ఎర్ర కార్పెట్ వేసిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకింగ్, ఇన్స్ రెన్స్, రైల్వే, విమానయాన, అడవులు, గ్యాస్, పెట్రోలియం, లాంటి సంస్థలను ప్రయివేట్ సంస్థలకు అమ్మిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ సంస్థలను ద్వంసం చేస్తూ మనవాదన్ని తెస్తున్నాడనీ వారుఆరోపించారు.2024లో తిరిగి బిజెపి అధికారములోకి వస్తే దేశం లో మత ప్రాతిపదికన పాలన చేసి దేశాన్ని హిందూ రాజ్యాంగ, పాసిస్టు పరిపాలన చేస్తాడని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో వందలాది మంది మున్సిపల్, అంగనివాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, పెయింటర్ వర్కర్స్, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా సూర్యాపేట నియోజక వర్గంలో ఉన్న అంగన్ వాడి, ఆయాలు అన్ని సెక్టార్ లనుండి బి ఆర్ టియూ సంఘానికి కి రాజీనామ చేసి సీఐటీయూ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం. రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, కె వి పీ స్ జిల్లా కార్యదర్శి కోట గోపీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ఎల్గురి గోవింద్ సాయి కుమార్, యాతకుల వెంకన్న , దశరథ, శివ, అంగాని వాడి టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకురాలు బో భాస్కరమ్మ, గుండగానీ సుజాతా, తంతేనపల్లి సుజాతా, జ్యోతి, అనితా, దనియాకుల శ్రీను, ఎరుకల వెంకన్న, యేసు , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, జె నర్సింహా రావు జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కల్వకుర్తి సమస్యలపై ఎమ్మెల్యే ప్రస్తావన

**రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి**




**కల్వకుర్తి, విశాల భారతి:** కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి82 కాల్వ అసంపూర్తి పనులు పూర్తి చేయించి నిర్ణీత ఆయకట్టుకు సాగునీరు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కాల్వ నిర్మాణానికి కోట్ల రూపాయలు నిధులు ఖర్చుచేసినా అసంపూర్తి పనుల మూలంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కల్వకుర్తి నియోజకవర్గంలో పలు సమస్యల గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రస్తావించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు, మాడుగుల మండలాల పరిధిలో 35 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2017 లో డి82 కాల్వ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. రూ. 178 కోట్లు కాలువ నిర్మాణానికి కేటాయించగా రూ.160 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. వెల్దండ మండలం చెరుకూరు వద్ద ఓ రైతు పొలానికి రూ .5 లక్షలు పరిహారం అందించకపోవడం వల్ల 2018లో పనులు నిలిపివేశారని ఎమ్మెల్యే నారాయణరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. కాలువ అసంపూర్తి పనులు త్వరితగతిన పూర్తిచేసి రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. ఆమనగల్లు ఆసుపత్రిని 100 పడకలకు పెంచి అధునాతన భవనాన్ని నిర్మించాలని కసిరెడ్డి కోరారు. ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం భూవివాదం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిందని, భవన నిర్మాణానికి రూ. 1.50 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అయితే వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమాధానం ఇచ్చారు.



## రామ జన్మభూమిలో 'బాయిజమ్మ' సాయిభోజన్

**మంచిర్యాల, విశాల భారతి:** రథసప్తమి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకుల సహకారంతో రామజన్మభూమి అయోధ్యలో అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా అన్నార్థులు అయోధ్య రామ మందిర సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నార్తుల కడుపు నింపుదాం ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాంఅన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్రాజేశ్వరి పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దుర్గం మారుతి, సేవకులు మీడియా సిబ్బంది, సేవకులు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.



## మైసమ్మను దర్శించుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి:** రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం మైసగండి మైసమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఆయన వెంట తలకొండపల్లి బిఆరెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు శ్రీను నాయక్, సుమన్ నాయక్, గురువయ్య, అశోక్, అంజి, రాహుల్, అంజి యాదవ్ ఉన్నారు.



## యువత పట్టుదలతో సాధించాలి

**-జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు**

**కల్వకుర్తి, విశాలభారతి:** యువత జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో చదివి అనుకున్నది సాధించాలని కల్వకుర్తి మండలం జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు అన్నారు. ఇటీవలే కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన గ్రామ యువకులు నాప మధు, పట్టపర్ల అనిల్ కుమార్ గౌడ్, చిక్కొండ మహేష్‌లను శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చదువులో ముందుండి ఉద్యోగాలు సాధించి గ్రామంలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మగొని రవిగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గుమ్మకొండ మహేందర్, గుమ్మకొండ బాల్ జంగయ్య, గోసుల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కొండ బీరయ్య, నాప మల్లయ్య, బాల్ రాజ్, శ్రీశైలం, నాప రామకృష్ణ, ముక్తాల బాల్ జంగయ్య, శ్రీహరి, రాజు, ప్రభాకర్, రమేష్, శివ, పుల్లయ్య, శ్రీరాములు, నవీన్, నరసింహ, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## సమ్మెను విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు

**మంచిర్యాల, విశాల భారతి:** మందమర్రి డివిజన్లో పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్న కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ తరపున విప్లవ వందనాలు తెలియజేస్తున్నాం. నిన్న సింగరేణిలో జరిగిన ఈ సమ్మెలో 63శాతంకు పైగా కార్మికులు ఈ పాల్గొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబించే రైతు కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ సమ్మె పెద్ద మొత్తంలో జరిగినదని చెప్పవచ్చు అని అన్నారు.



## జిల్లా అధికారిని కలిసిన ఐకెపి ఉద్యోగులు

**బాల్కొండ, విశాల భారతి:** బదిలీపై వచ్చిన నిజామాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయగౌడ్ ని ఐకెపి ఉద్యోగులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇందులో బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్, వేల్పూర్ మండలాలకి చెందిన ఐకెపి ఉద్యోగులు భీమ్‌గల్ ఎపియం కుంట శ్రీనివాస్, సినియర్ సిసి పురస్తు నరేష్, గంగాసాయిలుతో పాటు వేల్పూర్ సిసి ఏడేల్లి రవి ఉన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుపై విజ్ఞప్తి

**-అసెంబ్లీలో ఖేడ్ ఎమ్మెల్యే**



**నారాయణఖేడ్, విశాల భారతి:** పరిశ్రమల వికేంద్రీకరణలో భాగంగా అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలను ఏర్పాటుచేసి వలసలను నివారించాలని ఖేడ్ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన అసెంబ్లీలో జీరోఅవర్లో భాగంగా మాట్లాడుతూ ఉపాధి కరువై కర్ణాటక, మహారాష్ట్రాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఖేడ్ వాసులు వలసలు వెళుతున్నారని తెలిపారు. ఖేడ్ నియోజకవర్గంలోగతంలో కాంగ్రెస్ హయాంలలోనే అభివృద్ధి జరగగా బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. పీజీ కళాశాలు, మహిళా పాలిటెక్నిక్, ఐటీఐ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ భర్తీల్లో నారాయణఖేడ్లోని ఖాళీలన్నీ భర్తీచేయాలని కోరారు. ప్రాంతీయఆసుపత్రిలో పడకలు పెంచి, ఆసుపత్రితోపాటు పీహెచ్సీల్లో ఖాళీలను భర్తీచేసి అవసరమైనసదుపాయాలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై కూడా సానుకూలంగా స్పందించారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**ఆనంద్ కుమార్**

**కల్వకుర్తి, విశాల భారతి:** మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన బాలయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి రూ.4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మాజీ మార్కెట్ చైర్మన్ వట్టేపు బాలయ్య, దున్న భాస్కర్, నిజాం, జంగయ్య, దున్న సురేష్, నవీన్ ఉన్నారు.



# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

■ జాజుల లింగంగౌడ్

**సికింద్రాబాద్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర బీసీలకు ఈ రోజు శుభసూచికమైన రోజు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీ కులగణన నిర్ణయం చారిత్రాత్మక మని, కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తు అసెంబ్లీ హల్ లో విద్య,బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం తో కలిసి హర్షం వ్యక్తం చేస్తు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ. బీసీ కులగుణన చేయడం వల్ల బీసీల యొక్క సామాజిక స్థితిగతులు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బీసీల జనాభా లెక్కలు లేనందున న్యాయ స్థానాలు రిజర్వేషన్లను కొట్టేస్తున్నాయని అన్నారు. జనగణన వల్ల స్థానిక సంస్థల్లో చట్టసభల్లో బీసీల వాటా ఎంత ఉండాలో తెలుస్తుందని,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపునకు జనగణన ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీసీ యువజన నాయకులు పానుగంటి విజయ్, వరికుప్పల మధు పాల్గొన్నారు




# రెండవ రోజు తెలుగు సాహిత్య మహాసభ

**సికింద్రాబాద్, విశాలభారతి**: ఆచార్య సి. కాశీం సంచాలకులుగా ఉన్న ఈ తెలుగు సాహిత్య రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. మహాసభ లో మొదట నవలా సమావేశంలో అంపశయ్య నవీన్, అల్లం రాజయ్య, బండి నారాయణస్వామి, కాసుల ప్రతాప రెడ్డి, పెద్దింటి అశోక్ కుమార్, కోట్ల హనుమంతరావు వక్తలుగా పాల్గొన్నారు.నవలా వస్తు ఎంపిక, దాన్ని నిర్మించే బాధ్యత రచయితకు సంపూర్ణంగా ఉండాలని ప్రముఖ నవలా రచయిత బండి నారాయణస్వామి అన్నారు. ఆయన తాను రాసిన నవలా వస్తువుకు రాయలసీమ నేపథ్యం ఎట్లా దోహదపడిందో వివరించారు. నవలా రచనలో పాత్రలు నిర్మించుకునే విధానం గురించి ప్రముఖ నవల రచయిత పెద్దింటి అశోక్ కుమార్ మాట్లాడారు. నవలా రచనలో పాత్రల పరికల్పన అనే అంశంపై ఆయన మాట్లాడుతూ. పాత్రలు ఎంపిక చేసుకున్న తర్వాత ఆ పాత్ర ఉండాల్సిన లక్షణాలని, స్వభావాల్ని ముందుగా రచయిత నిర్దేశించుకోవాలన్నారు. తర్వాత ఆయా స్వభావాలను, లక్షణాలను పాత్రలు తీసుకొచ్చేటప్పుడు దానికి తగ్గట్టు సన్నివేశాలని, ఆ సన్నివేశాలను పండించడానికి తగినంత భాషను రచయిత సమకూర్చుకోవాల్సి ఉంటుంది అప్పుడే ఆ పాత్ర పది కాలాలపాటు నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. వర్తమానం నాటకరంగంపై ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు మాట్లాడారు. ఔత్సాహిక నాటక రంగమే తెలుగు నాటక రంగాన్ని బతికిస్తుంది అన్నారు. నాటక పరిషత్తుల వల్ల 'నాటక పట్లు' అనే సంప్రదాయాన్ని అనుసరించడం వల్ల పరిషత్తు వేసే నాటకాలు ప్రజలకి చేరుగాలేకపోయాయి అని ఆయన అన్నారు.స్థల,కాలాల నేపథ్యం నుంచి సాహిత్యాన్ని అధ్యయనం చేయాల్సి ఉంటుందని అల్లం రాజయ్య అన్నారు. ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య ఉన్న ఘర్షణ నవలా సాహిత్యంలోని వస్తువు వైవిధ్యానికి కారణమని ఆయన చెప్పారు. మొదటి తెలుగు నవల కంబుకందరచరిత్ర అని ఆయన అన్నారు. తెలంగాణలో ఈ పదేళ్ల కాలంలో వచ్చిన తెలంగాణ నవల నిరాశపరిచేటట్టుగా ఉందని దశాబ్ది తెలంగాణ నవల అనే అంశంపై మాట్లాడిన కాసుల ప్రతాపరెడ్డి అభిప్రాయపడ్డారు.



# ఫ్యామిలీ పార్టీలకు ప్యాకప్ తప్పదు

■ మోడీ హస్తం పార్టీ ఏకైక అజెండా
■ ప్రధాని నరేంద్ర మోడీ
■ ఎయిమ్స్ కు శంకుస్థాపన

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ఫ్యామిలీ పార్టీలకు ప్యాకప్ తప్పదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేతలు వరుసగా పార్టీని వీడుతుండడంపై ప్రధాని మోదీ స్పందించారు. వంశపారంపర్యంగా వస్తున్న రాజకీయ విష వలయంలో చిక్కుకున్న నేతలు ఇప్పటికైనా నిజం తెలుసుకొని కాంగ్రెస్ నుంచి తప్పుకుంటున్నారని పేర్కొన్నారు. మోదీని ఎదుర్కోవడమే హస్తం పార్టీ ఏకైక అజెండా అని దుయ్యబట్టారు.

జైపూర్‌లో జరిగిన ''వికసిత్ భారత్, వికసిత్ రాజస్థాన్'' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. దాదాపు రూ.17,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మోదీ మాట్లాడుతూ "కాంగ్రెస్ అజెండా మోదీని వ్యతిరేకించడమే. సమాజాన్ని విభజించడానికే కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. నేతలు వరుసగా కాంగ్రెస్‌ను వీడుతున్నారు. వంశపారంపర్య, ఆశ్రితపక్షపాత పార్టీలకు ఇలాగే జరుగుతుంది. ఇప్పుడు అక్కడ ఒక్క కుటుంబం మాత్రమే కనిపిస్తుంది.'' అని ప్రధాని విమర్శించారు. సానుకూల, అభివృద్ధిపరమైన విధానాలను రూపొందించే దూరదృష్టి కాంగ్రెస్‌కు లేకపోవడమే పెద్ద సమస్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తన భవిష్యత్తును అంచనా వేయలేకపోతోంది. పార్టీకి సంబంధించిన రోడ్ మ్యాప్ కూడా వారి దగ్గర లేదని ఆయన అన్నారు.భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు, యువత, మహిళలు, రైతులు, పేదలు అనే నాలుగు విభాగాలను తమ ప్రభుత్వం బలోపేతం చేస్తోందని తెలిపారు. 'వికసిత్ భారత్' పేరుతో చేస్తున్న ప్రచారం దేశంలోని ప్రతి కుటుంబాన్ని సుసంపన్నం చేసేందుకు చేపట్టామన్నారు. ఇది పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి, అత్యాధునిక సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తుందన్నారు.

**ఎయిమ్స్ కు శంకుస్థాపన**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం హరియాణాలో పర్యటించారు. రేవాడీలోని ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని.. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ''రైతులకు మేలు చేసే పథకాలపై మా ప్రభుత్వం పని చేస్తోంది. గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేవి కాదు. కానీ దానిపై మేం వారికి గ్యారంటీ ఇచ్చాం'' అని మోదీ తెలిపారు. రైతుల ఆందోళన కొనసాగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళన మూడోరోజూ కొనసాగుతోంది. దీనిపై రైతు సంఘాలతో కేంద్రమంత్రులు గురువారం జరిపిన చర్చలు ఫలించలేదు. తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని, తప్పకుండా దిల్లీ చేరుతామని రైతన్నలు చెబుతున్నారు. ప్రస్తుతం వీరంతా పంజాబ్, హరియాణా సరిహద్దుల్లోనే ఉన్నారు. అటు, దేశ రాజధాని సరిహద్దుల్లోనూ భారీగా బలగాలు మోహరించాయి.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాపై ఉద్యమిద్దాం

■ మద్దతు ప్రకటించిన సిపిఐ,ఏఐటీయూసీ



**మణుగూరు, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష, రాజకీయ ,కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం మణుగూరులో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా కార్మిక సంఘాలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి, సమ్మెలో పాల్గొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసాయి .ఏఐటియుసి, సిపిఐ కార్యకర్తలు ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలియజేసి మణుగూరు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూందని, ఎన్నో పోరాటాల ద్వారా హక్కుల సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు చట్టాలుగా క్రోడికరించి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, మరల మూడోసారి కూడా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలలోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు..నేడు జరుగు బందుకు పూర్తిగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉపాధి హామీ వేతనం పెంచాలని, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఆందోళనలు బిజెపి ప్రభుత్వం బాష్ప వాయు గోళాలు ముల్లకంచెలు వేస్తున్నారని, ప్రజా ఉద్యమాలను పోలీసు బలగాలతో అణచివేయాలని చూస్తున్నారని ఇది సరైన విధానం కాదని దీన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తిపలకాలని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలన అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష ,కార్యదర్శులు రాయల భిక్షం ,జి వెంకటేశ్వర్లు (జీ.వి )కోశాధికారి కొత్తపల్లి సీతారాములు గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుటుంబరావు ,మంగి వీరయ్య,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**దేవరుప్పుల విశాల భారతి,:**దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా నక్కల.చెన్నకేశవులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరికెల రతన్ జీ ఆధ్వర్యంలోకలిశారు.ఆయన వెంట యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్,పార్టీ సీనియర్ నాయకులు తోర్పునురి వెంకటయ్య, మాటూరి సత్తయ్య, తోర్పునురి సత్తయ్య, బాషిపాక యాదగిరి, పెద్ది యకన్న ,పెద్ది సోమన్న, పెద్ది శ్రీనివాస్, రచ్చ నవీన్ , దూడల రవి ,గరిడే శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లేకపోయినా గృహజ్యోతి నమోదు

■ ఏఈ కావ్య



**పినపాక, విశాలభారతి :** గృహజ్యోతి అర్హుల్లో ఎవరికైనా రేషన్ కార్డు లేకపోయినా వారి వివరాలనూ నమోదు చేసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలియజేశారు. ఆమె శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారంలో మాట్లాడారు. జిల్లా విద్యుత్తు శాఖాధికారుల ఆదేశాల మేరకు సర్వీసు నంబరు, ఆధార్ కార్డు, 'ప్రజాపాలన' దరఖాస్తు రసీదు వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఎవరైనా ప్రజాపాలన గ్రామ సభల్లో అయిదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోకపోయినా, వారి ఆధార్ కార్డు, ఫోన్ నంబరు వంటి వివరాలు తీసుకొని వచ్చి నమోదు చేసుకోవాలన్నారు. ఇంటి ఇంటికి తిరుగుతూ విద్యుత్ శాఖ అధికారులు ప్రతిరోజు గృహ జ్యోతి వివరాలను నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని సందర్భంగా ఏఈ కోరారు.




# కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

■ తొర్రూరులో వామపక్ష కార్మిక, రైతు సంఘాల మహాప్రదర్శన

**తొర్రూర్ ,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, కార్పొరేట్ మద్దతు విధానాలను వ్యతిరేకించాలని వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి, ఆంధ్ర బ్యాంకు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు ముంజంపల్లి వీరన్న, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయలు, మాట్లాడుతు ప్రభుత్వం కార్పోరేటర్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ, కార్మిక కర్షకులు లక్షలాది కుటుంబాలను బజారు పాలు చేస్తున్న ,కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ ,కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. మోసపూరిత నినాదాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను నిరసిస్తూ దాదాపు సంవత్సరం పాటు జరిగిన రైతాంగపు పోరాటానికి తలవగ్గిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయమని హామీ ఇచ్చింది. కానీ వాటిని పూర్తిగా ఇంతవరకు రద్దు పరచలేదు పైగా ప్రభుత్వం నిర్ణయించే రైతుల అన్ని రకాల పంటల కనీస మద్దతు ధరను భారత దేశవ్యాప్తంగా అమలు చేయటం కోసం మద్దతు ధర చట్టం రూపం తీసుకురావాలని, రైతు సంఘాలు డిమాండ్ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. అలాగే ఈ దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వమని కోరితే ఇంతవరకు దాని అమలుకు ఏ మాత్రం ప్రయత్నాలు జరగలేదు అదేవిధంగా దేశవ్యాప్తంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్ని కార్మిక లకు ఈ చట్టాన్ని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోమని కోరిన ఇంతవరకు ఆ కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు హోమ బిక్షపతి, సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీను, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి, సాయిమల్లు, గణపురం లక్ష్మణ్ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, రాంనర్సయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు హనుమాన్ల రేణుక, శోభ అరుణ శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ & వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గండి శైలజ సాంబలక్ష్మి వెంకటలక్ష్మి మనోధర, ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జగన్, షరీఫ్, ప్రశాంత్ , యాకూబ్ , మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, వీరన్న వెంకన్న ప్రభాకర్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల అంజయ్య, రామచందర్, మంగళపల్లి శ్యాంసుందర్ ,మంగళపల్లి మధు, గజ్జి యాకయ్య, అన్ని రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఐజేయు సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**కోదాడ, విశాలభారతి:**ఈనెల 20న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తూములూరి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వము ద్వారా జర్నలిస్టు సమస్యలను సాధించేందుకు ఈ సమావేశం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, కోదాడ ఎమ్మెల్యే నలమద ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోళ్ళ నరేష్ కుమార్, ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీముద్దీన్, ధరావత్ రవి, తునగర్ సైదులు, బానోతు వీరన్న, గోపతి వినోద్, గోళ్ళ ఉపేందర్ రావు, భూక్య రవీంద్ర నాయక్, వీరబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాడ్, పెన్నులు పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం జాగిర్యాల గ్రామానికి చెందిన గడల ప్రసాద్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా పదోవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ ఎగ్జామ్స్ పాడ్, పెన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో మొదటి మెట్టు పదవ తరగతి కాబట్టి ప్రతి ఒక్కరు ఏకాగ్రతతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులందరికీ మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఘనంగా స్వాపరిపాలన దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్ విశాలభారతి:**చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు స్వపరిపాలనఘనంగా నిర్వహించినట్లుపాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులు వివిధ పాత్రల్లో అలరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులందరూ సుపరిపాలన గురించి తెలుసుకోవడం మరియు వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తుందని ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎంగా అవిరేని ఆశ్రిత్, కలెక్టర్గా గుండె పురం ఇందు, సర్పంచిగా అలెక్స్, హెడ్మాస్టర్ గా బొడ్డంకి జెస్సికా, డీఈవోగా బొడ్డంకి ఇషిక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హేయ్ శ్రీనివాస్, ఎస్ సంధ్యారాణి, కే జానకి, జి సీతారాణి, మరియు వాలంటీర్లు స్వప్న మరియు దీపిక పాల్గొన్నారు





# నాణ్యతకు మారుపేరుగా ముల్కనూర్ రైస్

**భీమదేవరపల్లి, విశాల భారతి:**అగ్రి సౌత్ 2024 హైదరాబాద్ ఆశ్చర్య ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన రైతు సదస్సులో 85 రైతు స్టాళ్లను ఏర్పాటు చేశారు. మండలంలోని ముల్కనూర్ గ్రామీణ సహకార సంఘం రైస్ జైశ్రీరామ్, ఆర్ ఎన్ ఆర్, బి పి టి, బియ్యాన్ని స్టాల్లో ఏర్పాటు చేసి రైతులకు సొసైటీ అందిస్తున్న సేవలను సిబ్బందికి వివరించారు. నమ్మకానికి మారుపేరు గాంచిన ములుకనూర్ రైస్ ను రైతులు ఇష్టపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకార సంఘం అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, భీమ్ రెడ్డి, ఆదం, వెంకట్ రెడ్డి, శంకరయ్య, శ్రీనివాసు, సాయి కృష్ణ, అర్జున్, భూపాల్ రెడ్డి, సంఘం నుండి 60 మంది రైతులతో పాటు, డైరెక్టర్లు , సదస్సుకు హాజరయ్యారు.





బాధ్యతలు స్వీకరించిన నక్కల చెన్నకేశవులుని బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, ఆలకుంట్ల యాదగిరి,ఎరువ రైఫిల్ రెడ్డి,శీల తిరుమలేష్ యాదవ్,సీతారాంపురం, ధర్మపురం,చిప్పరాళ్ల బండ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బస్వ వెంకన్న,కన్నెబోయిన దేవరాజు,జరుపుల బాలునాయక్,సీతారాంపురం ఉప సర్పంచ్ మహమ్మద్ పాషా మండల యువజన నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా,కురాకుల కుమార్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# దసరాకి వస్తున్న దేవర



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లేటెస్ట్ భారీ చిత్రం 'దేవర'. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతోంది. దసరా సందర్భంగా దేవర పార్ట్ 1 అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కాబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట్లో అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ పోస్టర్‌ను చూసి ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. ఈ పోస్టర్ చూస్తుంటే యాక్షన్ సీక్వెన్స్ హై లెవెల్లో ఉండబోతోన్నాయని, ఎన్టీఆర్‌ను మరింత మాస్ కారెక్టర్‌లో చూపించబోతోన్నారని అర్థమైంది. ఇది వరకే రిలీజ్ చేసిన దేవర గ్లింప్స్ ఏ రేంజ్‌లో ట్రెండ్ అయిందో.. సోషల్ మీడియాలో ఎలాంటి రికార్డులను క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న 'దేవర' చిత్రంలో ఇంకా ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# చిరుతో స్టార్ నిర్మాత భేటీ..


బెటర్ హాఫ్ తో షార్ట్ హాలీడే ట్రిప్ అంటూ మెగాస్టార్ చిరంజీవి సరిగ్గా వాలెంటైన్స్ డే రోజు అమెరికా వెళ్లారు. తన భార్య సురేఖతో యూఎస్ ట్రిప్ కు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తాను నటిస్తున్న విశ్వంభర షూటింగ్ లో అమెరికా నుంచి వచ్చిన తర్వాత పాల్గొంటానని చెప్పారు. ఇటీవలే మెగాస్టార్ కు కేంద్ర ప్రభుత్వం.. పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించిన విషయం తెలిసిందే. ఈ అవార్డు అధికారికంగా ప్రకటించిన తర్వాత తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు చిరంజీవి ఇంటికి వెళ్లి ఆయనను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొన్ని రోజుల క్రితం పద్మ అవార్డు గ్రహీతలు అందరికీ సన్మానం చేసింది. అప్పుడు చిరంజీవికి కూడా సన్మానం జరిపింది. ఇదంతా పక్కన పెడితే.. ప్రస్తుతం అమెరికాలో ఉన్న చిరంజీవిని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత, ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ కు సన్మానం చేయాలనే తన కోరికను షేర్ చేసుకున్నారు. అందుకు చిరంజీవి కూడా ఒప్పుకున్నారు. దీంతో మెగాస్టార్ తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు విశ్వప్రసాద్. చిరంజీవి గారిని కలవడం అలాగే సన్మానానికి ఆయన పర్మిషన్ తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు. అంటే చిరంజీవిని ఘనంగా సత్కరించేందుకు విశ్వప్రసాద్.. ఓ భారీ ఈవెంట్ ఏర్పాటు చేయనున్నారన్న మాట. ఈ విషయం తెలుసుకున్న మెగా ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. అమెరికాలో అన్నయ్యకు సన్మానం అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ.. చిరంజీవితో ఒక సినిమా చేసే అవకాశం ఉందని ఈమధ్య ప్రచారం జరిగింది. ఇప్పుడు నిర్మాత విశ్వప్రసాద్ మెగాస్టార్ ను కలవడం ఆ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో ఈ మూవీ ఉండే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇది నిజమో కాదో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# నాగ చైతన్య లాంచ్ చేసిన ఆరంభం టీజర్




మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఆరంభం". ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వి.టి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఒక డిఫరెంట్ థ్రిల్లర్ గా తెర కెక్కుతున్న ఆరంభం సినిమా టీజర్ ను స్టార్ హీరో నాగ చైతన్య ఇవాళ రిలీజ్ చేశారు. టీజర్ ఇంట్రెస్టింగ్ గా ఉందన్న నాగ చైతన్య మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించారు. హీరో నాగ చైతన్య మాట్లాడుతూ థ్రిల్లర్, యాక్షన్ ఎలిమెంట్స్ తో "ఆరంభం" టీజర్ చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. కొన్ని క్యారెక్టర్స్ లో గ్రే షేడ్స్ ఉన్నాయి. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ కొత్తగా ఉన్నాయి. టీజర్ బ్యాక్ గ్రౌండ్ లో రామాయణ స్టోరీ నెరేట్ చేస్తూ ఇంటర్ కట్స్ లో వేసిన విజువల్స్ తో టీజర్ డిఫరెంట్ గా కట్ చేశారు. "ఆరంభం" మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. ఇప్పటిదాకా వినని ఒక కథ చెబుతానంటూ ఒక మహిళ చెప్పే కథతో "ఆరంభం" టీజర్ మొదలైంది. శ్రీరాముడు తన అవతారం చాలించి వైకుంఠానికి వెళ్లే సమయం వస్తుంది. హనుమంతుడు తనను వెళ్లనివ్వడని తెలిసి శ్రీరాముడు తన ఉంగరాన్ని ఒక పుట్టలో జారవిడుస్తాడు. ఆ ఉంగరం తెచ్చేందుకు హనుమంతుడు పుట్టలోకి వెళ్లడం, అలా వెళ్తూ పాతాళలోకం చేరుకుంటాడు.అక్కడ వాసుకి హనుమంతుడికి దారి చూపించడం జరుగుతుంది. హనుమంతుడికి పాతాళలోకంలో అనేక ఉంగరాలు కనిపిస్తాయి. వీటిలో శ్రీరాముడి ఉంగరం ఏదని వాసుకిని హనుమంతుడు అడగగా..ఇవన్నీ శ్రీరాముడివే అని వాసుకి చెబుతుంది. ఈ కథ వాయిస్ ఓవర్ వస్తుండగా..."ఆరంభం" టీజర్ లో జైలు, ఒక కేసు వివరాలు, ఇతర క్యారెక్టర్స్, జరగనివి జరిగినట్లు అనిపించే డెజావు ఏంటి అనే అంశాలు చూపించారు. ఇవన్నీ టీజర్ పై ఆసక్తిని కలిగిస్తున్నాయి. త్వరలోనే ఈ సినిమాను థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మూవీ టీమ్ ప్లాన్ చేస్తున్నారు.

# మార్చి 22న 'ఆ ఒక్కటీ అడక్కు' థియేట్రికల్ రిలీజ్



అల్లరి ఈజ్ బ్యాక్. అల్లరి నరేష్ తన గత కొన్ని సినిమాలలో కొన్ని సీరియస్ సబ్జెక్ట్‌లను ప్రయత్నించి తన బిగ్గెస్ట్ ఫోర్ట్ కామెడీకి తిరిగి వచ్చారు. తన 61వ సినిమా కోసం డెబ్యూ డైరెక్టర్ మల్లి అంకంతో చేతులు కలిపారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. ఈ రోజు, మేకర్స్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ విడుదల చేసారు. అల్లరి నరేష్ ఫాదర్ ఈవీవీ సత్యనారాయణ కెరీర్ లో ఎపిక్ హిట్ గా నిలిచిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు', ఈ పేరుని ఈ చిత్రానికి టైటిల్ గా పెట్టారు. అల్లరి నరేష్ పాత్రను పరిచయం చేయడంతో పాటు, సినిమా ప్రిమైజ్ ని గ్లింప్స్ ఆసక్తికరంగా పరిచయం చేసింది  అల్లరి నరేష్ పాత్ర పేరు గణ, అతని పెళ్లి గురించి కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు అడుగుతారు. టైటిల్‌ను రివిల్ చేస్తూ "ఆ ఒక్కటీ అడక్కు..." అని వారికి సమాధానమిచ్చాడు. పెళ్లి అనేది పాన్ ఇండియా సమస్య అని చెప్తాడు, అయితే సినిమా తెలుగులో మాత్రమే విడుదల అవుతుంది. టైటిల్ లాగే, గ్లింప్స్ హిలేరియస్ గా నవ్వులుపూయించింది.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లవ్ @ 65 ట్రైలర్ లాంచ్



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఒకే సమయంలో చాలా సినిమాలను నిర్మిస్తోంది, యూనిక్ కంటెంట్ తో చిన్న నుండి మీడియంరేంజ్ సినిమాలను కూడా రూపొందిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, జయప్రద ప్రధాన పాత్రల్లో నటించిన లవ్ @ 65 అటువంటి సరికొత్త కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ. బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శకుడు వీఎన్ ఆదిత్య టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కు దర్శకత్వం వహిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈరోజు, మేకర్స్ ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఆయనకి డెబ్బై నిండాయి. ఆవిడకి ఓ అరవై ఐదుదాక వుంటాయి. ఈ ఇద్దరూ కాలనీ నుండి పారిపోయిన ఆసక్తికరమైన సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. విచారణలో, వారు ఒకరినొకరు ప్రేమిస్తున్నారని, వారి జీవితాంతం ఒకరితో ఒకరు గడపాలని నిర్ణయించుకున్నారని తేలుతుంది. హిలేరియస్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు, మనసును  కదిలించే భావోద్వేగాలు కూడా ఉన్నాయని ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతుంది.



# జాన్వీకపూర్ డైట్ షెడ్యూల్ ఇదే!

అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో సక్సెస్ అయిన బ్యూటీ టాలీవుడ్ లోనూ సత్తా చాటడానికి రెడీ అయింది. 'దేవర'తో తన బ్రాండ్ ఇమేజ్ ని ఇక్కడా వేయబోతుంది. ఆ సినిమా రిలీజ్ కి ముందే అమ్మడు కొత్త ప్రాజెక్ట్ లకు సైన్ చేస్తోంది. తెలుగు సినిమా పాన్ ఇండియాలో దూసుకుపోతున్న తరుణంలో జాన్వీకి పరిశ్రమ పెద్ద పీట వేయడం విశేషం. ఈ విషయంలో శ్రీదేవి మన మధ్యన లేకపోయినా ఆమె వేసిన పౌండేషన్ తోనే ఇదంతా సాధ్యమవుతుంది. ఆ అవకాశాల్ని జాన్వీ తెలివిగా సద్వినియోగం చేసుకుంటోంది. ఇక జాన్వీ కూడా మంచి ఫిట్ నెస్ ఫ్రీక్ అని చెప్పాల్సిన పనిలేదు. నవతరం నాయికల్లో జాన్వీ ఈ విషయంలో మరింత స్పెషల్ అని చెప్పాలి. తాజాగా అమ్మడు ఫిట్ నెస్ ని కాపాడటం కోసం ఎలాంటి వర్కౌట్లు చేస్తుంది? ఎలాంటి డౌట్ ఫాలో అవు తుంది? వంటి వివరాలు బయటకు వచ్చాయి.  రోజువారీ వ్యాయామాల్లో కార్డియో స్ట్రెంత్ ట్రైనింగ్ యోగా ఉంటాయి. ఉదయం ముందుగా రన్నింగ్.. సైక్లింగ్ లేదా డ్యాన్స్‌తో 45 నిమిషాల కార్డియో సెషన్ ఉంటుందిట. దీనివల్ల అదనపు కేలరీలు కరుగుతాయి. స్క్వాట్స్.. పుషప్స్.. లంగెస్.. వెయిట్ లిఫ్టింగ్ తదితర వ్యాయామాలు అదనంగా చేస్తుందిట. వీటివల్ల శరీర సామర్థ్యం పెరుగుతుంది. అటుపై కొంత సమయం యోగాకి కేటాయిస్తుందిట. దీనివల్ల శరీరం ఫ్లెక్సిబుల్‌గా ఉంటుంది. ఒత్తిడిని అధిగ మించేదుకు ధ్యానం చేస్తుందిట. ఇక జాన్వీ ఫుడ్ మెనూ ఇలా ఉంటుంది.  ఆరోగ్యకరమైన పోషక విలువలు.. పిండి పదార్థాలుగల సమతుల ఆహారం మెనూలో తప్పక ఉంటుందిట. ఉదయం లేవగానే నిమ్మరసం తేనె కలిపిన గ్లాసుడు గోరువెచ్చటి నీరు తీసుకుంటుంది. బ్రేక్ ఫాస్ట్ లో గుడ్లు .. బ్రెడ్ టోస్ట్.. గ్రీన్ టీ తీసుకుంటుందిట. మధ్యాహ్న లంచ్ లో గ్రిల్డ్ చికెన్ లేదా వెజిటబుల్స్.. బ్రౌన్ రైస్‌తో ఫిష్. సాయంత్రం స్నాక్స్ ఫ్రూట్ స్మూతీ..బాదం..పిస్తా.. జీడిపప్పు తప్పనిసరి అట. అలాగే డిన్నర్ గాసూప్.. గ్రిల్డ్ ఫిష్ లేదా చికెన్ సలాడ్ లాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తుందిట.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.